JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి | శనివారం 27-12-2025
Medchal - Malkajgiri | Saturday 27-12-2025
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 | సంచిక : 211
పేజీలు : 8 | వెల : 5
Vol. 02 | Issue 211 | Pages : 8 | ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com




## హత్య ముందు నన్ను కలిశాడు

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 26 :

కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ.. తరచూ సంచలన వ్యాఖ్యలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంటారు. ఇటీవలే టోల్‌గేట్స్ విషయంలో 2026 నుంచి కొత్త విధానం అందుబాటులోకి రాబోతోందని వెల్లడించారు. తాజాగా హమాస్ చీఫ్‌కు సంబంధించి బాంబు పేల్చారు. ఏడాదిన్నర క్రితం తాను హమాస్ చీఫ్ ఇస్మాయిల్ హనియాను కలిశానని ప్రకటించారు. హనియా హత్యకు కొన్ని గంటల ముందే ఇద్దరం భేటీ అయినట్లు వెల్లడించాడు. ఇరాన్ నూతన అధ్యక్షుడు

...మిగతాది 2 లో



## బరాబర్ నా తండ్రి పేరు చెప్పుకుంటాను

జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26 :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి వాడుతున్న భాష, ఆయన రాజకీయ ప్రయాణం, పాలనపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. శేరిలింగంపల్లికి చెందిన కొంత మంది నేతలు పార్టీలో చేరిన సందర్భంగా తెలంగాణ భవన్ లో మీడియాతో మాట్లాడారు. పేగులు మెడలో వేసుకోవడం, గుడ్లు పీకి గోటీలాడటం వంటి మాటలు ఒక ముఖ్యమంత్రికి తగునా అని ప్రశ్నించారు. తనకు కూడా ఉర్దూ, హిందీ, తెలుగు, ఇంగ్లీషులో పొల్లు పోకుండా తిట్టడం వచ్చని, కానీ ముఖ్యమంత్రి కుర్చీకి ఉన్న గౌరవాన్ని బట్టి సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. తెలంగాణ సాధించిన నాయకుడు, తన తండ్రి అయిన కేసీఆర్‌ను తిడితే ఒక కొడుకుగా ఆవేశం రావడం సహజమని, రేవంత్ తీరు చూస్తే ఎడమ కాలి చెప్పుతో కొట్టాలనిపిస్తుందని, కానీ ప్రజాస్వామ్యంపై గౌరవంతో ఆగుతున్నామని మండిపడ్డారు.గతంలో రేవంత్ రోడ్ల మీద పెయింటింగ్స్ వేసుకునేవాడని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఏ వ్యక్తి అయినా కష్టపడి పైకి రావడం తప్పులేదని,

...మిగతాది 2 లో

# 37 వేల మందికి కట్



## ప్రభుత్వ ఉద్యోగులకు.. సంక్షేమ పథకాలు

### తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం

**తెలంగాణ ప్రభుత్వం కీలక అడుగు వేసేందుకు సిద్ధమైంది. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో అనర్హులను గుర్తించి తొలగించే దిశగా చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ముఖ్యంగా పేదలకు ఉద్దేశించిన పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా మారిన విషయం ఉన్నతాధికారుల పరిశీలనలో బయటపడింది. అర్హత లేని వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం కసరత్తు ప్రారంభించింది. ఇదే క్రమంలో మరిన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశముందని రేవంత్ సర్కార్ వర్గాల్లో చర్చ జరుగుతోంది.**

జయభేరి, హైదరాబాద్ :

పేదలకు అందించే పథకాల్లో కొందరు ప్రభుత్వ ఉద్యోగులు కూడా లబ్ధిదారులుగా ఉన్నట్లు ఉన్నతాధికారులు గుర్తించారు. దీంతో వారిని గుర్తించి లబ్ధిదారుల జాబితా నుంచి తొలగించేందుకు ప్రభుత్వం నిర్ణయించింది.. ప్రభుత్వ ఖజానా నుంచి ప్రతి నెలా జీతాలు తీసుకుంటున్న కొంతమంది ఉద్యోగులు నిరుపేదలకు అందాల్సిన పింఛన్లు, ఇండ్లు, చివరకు ఉపాధి హామీ కూలీ డబ్బులను కూడా పొందుతున్నట్టు అధికారిక లెక్కల్లో తేలింది. దీనికి సంబంధించి ప్రభుత్వం రూపొందించిన నివేదిక ప్రకారం.. దాదాపు 37 వేల మందికి పైగా ఉద్యోగులు వివిధ పథకాల్లో లబ్ధి పొందుతున్నట్టు బయటపడింది. వీరిలో కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందితో పాటు రెగ్యులర్ ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఉన్నారు. ఈ జాబితాలో చిరుద్యోగులే కాదు.. ఉన్నత స్థాయి ఉద్యోగులు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం పేదలకోసం అందిస్తున్న పథకాల్లో ఏఏ పథకంలో ఎంతమంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు.. వారిలో ఎంతమంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ సిబ్బంది, ఎంత

...మిగతాది 2 లో




## నైజీరియా ఐసిస్ స్థావరాలపై అమెరికా దాడులు

జయభేరి, న్యూఢిల్లీ, డిసెంబర్ 26 :

నైజీరియాలో ఐసిస్ ఉగ్రవాదులపై అమెరికా వైమానిక దాడులు చేసింది. ఈ విషయాన్ని స్వయంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తెలిపారు. ఈ ఉగ్రవాద గ్రూపులు ఆ ప్రాంతంలో క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని వారిని హత్య చేస్తున్నాయని ట్రంప్ ఆరోపించారు. అమెరికా సైన్యం ఎయిర్ స్ట్రైక్స్ సందర్భంగా ఉగ్రవాదులకు ట్రంప్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్రూత్ సోషల్‌లో ట్రంప్ ఇలా పోస్ట్ చేశారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆదేశాల మేరకే ఈ వైమానిక

...మిగతాది 2 లో

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే




- రాజకీయ ముసుగులో నేరాలు చేస్తే చూస్తూ ఊరుకోం
- పోస్టర్ల పై జంతు రక్తం చల్లి భయబ్రాంతులకు గురిచేసే సంస్కృతి ఏమిటి?
- గంజాయి, ఎర్రచందనం స్మగ్లింగ్ అరికట్టిన పోలీసులకు అభినందనలు
- అతిపెద్ద ఆధ్యాత్మిక క్షేత్రానికి తరలివచ్చే భక్తులకు భరోసాగా పోలీసులు
- తిరుపతిలో నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని ప్రారంభించిన ముఖ్యమంత్రి

తిరుపతి :

ప్రపంచ ప్రఖ్యాత పుణ్యక్షేత్రం, కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను కాపాడుతూ, భక్తులకు పూర్తి రక్షణ కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులకు భద్రతా భావం కల్పించే బాధ్యత పోలీసులదేనని సీఎం అన్నారు. తిరుపతిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన నూతన జిల్లా పోలీసు కార్యాలయాన్ని హోం మంత్రి వి.అనితతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం అక్కడే ఉన్న విజిటర్స్ పుస్తకంలో సీఎం తన అభిప్రాయాలను, సూచనలను రాశారు. అంతకుముందు సీఎం పోలీసు దళం నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టెక్నాలజీని వాడుకుని నేర నియంత్రణ చేయాలని, డ్రోన్ల ద్వారా పెట్రోలింగ్ నిర్వహించి విజువల్ ఆధారాలను సేకరించాలని సూచించారు. నేరస్తుల కంటే పోలీసులు ఎక్కువ ఆలోచించగలగాలని.. వారెన్ని డ్రామాలు ఆడినా టెక్నాలజీ సాయంతో పట్టుకోవాలని స్పష్టం చేశారు. నేరస్తుల కంటే పోలీసులు తెలివిగా వ్యవహరించాలని సీఎం అన్నారు. ఈ విషయంలో విజిబుల్ పోలీసింగ్ ఇన్విజిబుల్ పోలీస్ అనే విధానాన్ని అనుసరించాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు. కలియుగ

...మిగతాది 2 లో



## కొత్త సంవత్సరం.. కొత్త కిక్కు...



- "ఖని" లో కల్తీ మద్యం కిక్కు.
- జోరుగా కల్తీ మద్యం అమ్మకానికి సర్వం సిద్ధం.
- కల్తీ మద్యం బెల్టు షాపులకు తరలింపు.

జయభేరి, గోదావరిఖని :

కొత్త సంవత్సరమునికి మద్యం ప్రియులకు కొత్త కిక్కు ఇచ్చే విధంగా మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం అమ్మకానికి సిద్ధమవుతున్నట్లు స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా మారి న్యూ ఇయర్ వేడుకల్లో భారీగా కల్తీ మద్యం అమ్మడానికి సర్వం సిద్ధం. తెలంగాణలో పండుగలు, న్యూ ఇయర్ వేడుకలు వస్తే మద్యం వ్యాపారస్తులకు పండగే గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు న్యూ ఇయర్ వేడుకల్లో కల్తీ మద్యం అమ్మడానికి మద్యం వ్యాపారస్తులు జోరుగా కల్తీ మద్యాన్ని నిలువ చేశారని స్థానికులు అనుకుంటున్నారు.

**బెల్ట్ షాపులకు మద్యం తరలింపు...**

న్యూ ఇయర్ వేడుకలకు చుట్టు పక్కన ఉన్న పల్లెలకు సుందిళ్ల, జనగామ, ఎలకలపల్లి గేటు, పెద్దంపేట్ గ్రామాలకు బెల్ట్ షాపులకు కల్తీ మద్యం భారీ మొత్తంలో ఇప్పటికే సరఫరా చేశారని స్థానికులు చర్చించుకుంటున్నారు. అంతేకాకుండా న్యూ ఇయర్ వేడుకల్లో బెల్ట్ షాపులో యజమానులు అధిక ధరలకు అమ్మడానికి సిద్ధంగా ఉన్నారని గ్రామాల ప్రజలు అనుకుంటున్నారు. ఇప్పటి నుండే చుట్టుపక్క గ్రామాల్లో న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా గల్లీకో ఒక బెల్ట్ షాపులు ఏర్పాటు చేసే అవకాశాలు ఉన్నాయని స్థానికులు చర్చించుకుంటున్నారు.

...మిగతాది 2 లో

## ఇవాళ.. రేపు నీరు బంద్




జయభేరి, హైదరాబాద్, డిసెంబర్ 26:

తాగునీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని నగరవాసులకు అధికారులు సూచించారు. ప్రధాన పైప్‌లైన్‌లకు చేపట్టిన మరమ్మతు పనుల కారణంగా డిసెంబర్ 27 (శనివారం) ఉదయం 6 గంటల నుండి డిసెంబర్ 28వ తేదీ సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సివరేజ్ బోర్డ్ (HMWSSB) తెలిపింది. సుమారు 36 గంటల పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదు. హైదరాబాద్ నగరానికి నీటిని సరఫరా చేసే కృష్ణా ఫేజ్ 1 సర్జ్ ట్యాంక్ వద్ద ఉన్న 700 మిల్లీమీటర్ల వ్యాసం కలిగిన ఎంఎస్ పైప్‌లైన్ లీకేజీని అరికట్టేందుకు

...మిగతాది 2 లో

జన సంద్రమైన యాదగిరి గుట్ట 3 లో

ఓ వైపు బంగ్లాదేశ్.. మరో వైపు పాకిస్తాన్ 2 లో

▶▶ మొదటిపేజీ తరువాయి

## 37 వేల మందికి కట్

మంది రెగ్యులర్ ఉద్యోగులు ఉన్నారనే వివరాలను ఉన్నతాధికారులు ఇప్పటికే సేకరించారు. ఆ డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తక్షణమే నిలిపివేయాలని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు.పోస్ట్ గ్రాడ్యుయేట్ టీచర్లు(47), ఎస్‌జీటీ అండ్ టీజీటీలు (71), పబ్లిక్ హెల్త్ మేనేజర్లు, లెక్చరర్లు, చివరకు సివిల్ అసిస్టెంట్ సర్జన్లు(5), జ్యుడీషియల్ మెజిస్ట్రేట్లు కూడా జాబితాలో ఉండడం గమనార్హం. వీరి పేర్లు లబ్ధిదారుల జాబితాలోకి ఎలా వచ్చాయనేది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇటీవల ఉద్యోగులందరి ఆధార్ డేటా తీసుకున్న ప్రభుత్వం.. వాటిని ప్రభుత్వ పథకాలతో సరిపోల్చింది. దీంతో ఈ లెక్కలు బయటపడ్డాయి. ఇంకొన్ని స్కీములలో కూడా ప్రభుత్వ ఉద్యోగులు ఉంటారని సెక్రటేరియెట్ వర్గాలు చెప్తున్నాయి. ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'చేయూత' పథకంలోనే అత్యధికంగా ఉద్యోగులు లబ్ధి పొందుతున్నారు. అధికారుల నివేదిక ప్రకారం.. ఈ ఒక్క పథకంలోనే ఏకంగా 15,704 మంది ఉద్యోగుల వివరాలు లబ్ధిదారుల జాబితాతో సరిపోలాయి. వీరిలో అత్యధికంగా 8,273 మంది గౌరవ వేతనం తీసుకుంటున్న చిరుద్యోగులు ఉండగా, 3,202 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది, 2,939 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు ఉన్నారు. విచిత్రమేమిటంటే.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి జీతాలు తీసుకునే స్టేట్ స్కేల్ రెగ్యులర్ ఉద్యోగులు 478 మంది, గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఉద్యోగులు 338 మంది కూడా ఈ పథకం కింద డబ్బులు తీసుకుంటున్నట్టు తేలింది. ఇందులో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు, ఆశా వర్కర్లు, ఏఎన్‌ఎంలు, జూనియర్ లెక్చరర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్ల వంటి అనేక రకాల ఉద్యోగులు ఉన్నారు. గ్రామాల్లో పనులు దొరక్క ఇబ్బంది పడే కూలీల కోసం ఉద్దేశించిన ఉపాధి హామీ పథకంలోనూ 11,210 మంది ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతున్నట్టు గుర్తించారు. ఇందులో సింహభాగం 7,077 మంది గౌరవ వేతనం తీసుకునే సిబ్బంది ఉన్నారు. అలాగే 2,214 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు, 1,124 మంది అవుట్‌సోర్సింగ్ సిబ్బంది ఉపాధి హామీ డబ్బులు పొందుతున్నారు. ఆశ్చర్యకరంగా.. 351 మంది రెగ్యులర్ ఉద్యోగులు కూడా ఉపాధి హామీ కూలీ డబ్బులు తీసుకున్నవారి జాబితాలో ఉండటం విస్మయానికి గురిచేస్తోంది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలోనూ ఉద్యోగులు భారీగానే లబ్ధి పొందారు. మొత్తం 9,135 మంది ఉద్యోగులు ఇండ్లు పొందినట్టు లేదా మంజూరు చేయించుకున్నట్టు డేటాలో తేలింది. వీరిలో 5,177 మంది హానరోరియం సిబ్బంది కాగా, 2,256 మంది కాంట్రాక్ట్, 1,371 మంది అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నారు. ఇక 'ఇందిరమ్మ ఆత్మీయ భరోసా' పథకం కింద 1,444 మంది ఉద్యోగులు లబ్ధి పొందుతుండగా, వారిలోనూ హానరోరియం (954), కాంట్రాక్ట్(328) సిబ్బందే అధికంగా ఉన్నారు. డేటా ఆధారంగా ఉన్నతాధికారులు ప్రభుత్వానికి స్పష్టమైన సిఫార్సులు చేశారు. గ్రాంట్ ఇన్ ఎయిడ్, మినిమమ్ టైమ్ స్కేల్, స్టేట్ స్కేల్ కింద జీతాలు తీసుకుంటున్న రెగ్యులర్ ఉద్యోగులకు, టైమ్ స్కేల్ ఉద్యోగులకు.. ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను "తక్షణమే నిలిపివేయాలి" అని నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. వీరు నిబంధనల ప్రకారం అనర్హులని తేల్చిచెప్పారు. అయితే కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ సర్వీసులు, డైలీ వేజ్, హానరోరియం (గౌరవ వేతనం) తీసుకునే సిబ్బంది విషయంలో ప్రభుత్వం ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాల్సి ఉందని అధికారులు సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ ఆదాయ పరిమితి ఆధారంగా ఇస్తున్నందున.. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను కూడా అనర్హులుగా పరిగణించాలా? లేదా? అనే అంశంపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం తీసుకోనుంది. ఒకవేళ సర్కారు కఠిన నిర్ణయం తీసుకుంటే మాత్రం.. దాదాపు 37 వేల మంది ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలన్నీ నిలిచిపోనున్నాయి.

## కొత్త కిక్కు...

బ్రాండెడ్ మద్యం లో చీప్ లిక్కర్ : బ్రాండెడ్ మద్యంలో చీప్ లిక్కర్ కలపడానికి పక్క రాష్ట్రాల నుండి నైపుణ్యం గల వ్యక్తులను తీసుకువచ్చారని స్థానికులు అనుకుంటున్నారు. అధిక ధరలు పలికే మద్యం బాటిలలో చీప్ లిక్కర్ కలిపి మద్యం వ్యాపారస్తులు విచ్చలవిడిగా వ్యాపారం కొనసాగించే అవకాశాలు ఉన్నాయని స్థానికులు అనుకుంటున్నారు. గోదావరిఖనిలోని మద్యం ప్రియుల ఆరోగ్యాలతో చెలగాటమాడమే కాకుండా మద్యం వ్యాపారస్తులకు ధనార్ధన ప్రధానమని స్థానికులు అనుకుంటున్నారు.

మామూళ్ల మత్తులో ఎక్స్చేంజ్ అధికారులు : గోదావరిఖని ప్రాంతంలో కల్తీ మద్యం జోరుగా జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ఏంటని స్థానిక ప్రజలు అనుకుంటున్నారు. సంబంధిత అధికారులకు మద్యం వ్యాపారస్తుల నుండి భారీగా మామూలు ముడుతున్నాయని మద్యం ప్రియులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా గోదావరిఖని ప్రాంతంలో మద్యం వ్యాపారస్తులు భారీగా కల్తీ మద్యం కొనసాగిస్తున్న వ్యాపారస్తులపై తగిన చర్యలు తీసుకొని మద్యం ప్రియుల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన అవసరం సంబంధిత అధికారులకు ఉందని స్థానికులు చర్చించుకుంటున్నారు.

పోలీసులకు పట్టు పడితే జైలే! న్యూ ఇయర్ వేడుకల్లో మద్యం ప్రియులు అధికంగా మద్యం తాగి రోడ్లపైనా కనబడితే పోలీసులకు పట్టు పడితే జైలుకు వెళ్లడం తప్పదని పోలీస్ అధికారులు హెచ్చరిస్తున్నారు. ఇది ఇలా ఉంటే తెలంగాణ ప్రభుత్వం న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా మద్యం దుకాణాలు రాత్రి 12 గంటల వరకు అమ్మకాలు కొనసాగించవచ్చని అధికారులు చెబుతున్నారు. మద్యం ప్రియులకు మద్యం తా గుమనేది వారే మద్యం తాగితే జైలుకెళ్లేది వారే అనడం విడ్డూరంగా ఉందని స్థానికులు అనుకుంటున్నారు. ఏది ఏమైనా న్యూ ఇయర్ వేడుకలు సంతోషంగా జరగాలని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కొత్త సంవత్సరం వేడుకలు జరుపుకోవాలని స్థానికులు అంటున్నారు.

## హత్య ముందు నన్ను కలిశాడు

మసూద్ పెజెష్కియాన్ ప్రమాణస్వీకారానికి భారత ప్రతినిధిగా వెళ్లానని, ప్రధాని మోదీ సూచనల మేరకు 2024లో జరిగిన ఈ కార్యక్రమంలో పలు దేశాల నాయకులతో అనధికారిక చర్చలు జరిగాయి. ఈ సమావేశాల్లో హమాస్ నాయకుడు ఇస్మాయిల్ హనియా కూడా పాల్గొన్నట్లు వెల్లడించారు. ప్రమాణస్వీకారం తర్వాత అధ్యక్షుడు, చీఫ్ జస్టిస్‌తో కలిసి హనియాను చూశారని తెలిపారు. కార్యక్రమం ముగిసిన తర్వాత గడ్కరీ ఓ హోటల్‌లో విశ్రాంతి తీసుకున్నారు. తెల్లవారుజామున 4 గంటల సమయంలో ఇరాన్ రాయబారి త్వరగా వెళ్లాలని సూచించారు. హమాస్ చీఫ్ హత్యకు గురయ్యారని తెలిపినప్పుడు ఆశ్చర్యపోయినట్లు వెల్లడించారు. ఈ సంఘటన కొన్ని గంటల ముందే జరిగిన కలయికను గుర్తుచేస్తూ, ప్రపంచ రాజకీయాల్లో భారత్ పాత్రను ప్రస్తావించారు.2024 జూలై 31న టెహ్రాన్‌లోని గెస్ట్ హౌస్‌పై ఇజ్రాయెల్ క్షిపణి దాడి జరిగింది. ఈ దాడిలో హనియా, ఆయన రక్షణాధికారి మరణించారు. ఇజ్రాయెల్-హమాస్ సంఘర్షణ సమయంలో ఈ ఘటన జరగడం ప్రాంతీయ ఉద్రిక్తతలను మరింత తీవ్రతరం చేసింది. ఇరాన్ భూభాగంలో జరిగిన ఈ ఆపరేషన్ అంతర్జాతీయ చట్టాలను సవాలు చేసినట్టు విమర్శలు వచ్చాయి. అయితే గడ్కరీ అనుభవం భారత్ మధ్యప్రాంతీయ దేశాల మధ్య సమతుల్య సంబంధాలను సూచిస్తుంది. ఇరాన్‌తో దౌత్య సంబంధాలు, ఇజ్రాయెల్‌తో రక్షణ సహకారం ఉన్న భారత్‌కు ఇలాంటి సందర్భాల్లో కీలక పాత్ర ఇది. ఈ ఘటన ప్రపంచవ్యాప్త ఉద్రిక్తతలను పెంచినప్పటికీ, భారత్ శాంతి చర్చలకు మద్దతు ఇచ్చే స్థానంలో ఉందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.హత్య హమాస్-ఇజ్రాయెల్ ఘర్షణకు కొత్త దశను తీసుకొచ్చింది. ఇరాన్ ప్రతీకార చర్యలు, ప్రాంతీయ మిత్రదేశాల స్పందనలు భవిష్యత్ ఉద్రిక్తతలకు దారితీసే అవకాశం ఉంది. గడ్కరీ వెల్లడి దౌత్య వ్యూహాల గురించి కొత్త చర్చలకు దారితీసింది.

## ముగ్గురు బాలికల మిస్సింగ్ కేసు సుఖాంతం

జయభేరి, రాజమండ్రి :

రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ముగ్గురు అమ్మాయిల మిస్సింగ్ కేసు సుఖాంతం అయింది. జిల్లా పోలీసులు అతి తక్కువ సమయంలోనే కేసు ఛేదించారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముగ్గురు అమ్మాయిలు అందరూ కలిసి బుధవారం నాడు వారి ఇళ్ల నుండి వెళ్లి కనిపించకుండా పోయారు. బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాజమహేంద్రవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసారు. సీసీ కెమెరాలు, టెక్నికల్ ఎవిడెన్స్, సోషల్ మీడియా అకౌంట్స్ వంటి వాటిని శోధించి సదరు ముగ్గురు అమ్మాయిలను గుర్తించారు,. ఈ కేసు ఛేదించడంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన అధికారులు, సిబ్బందిని ఉన్నతాధికారులు ప్రత్యేకంగా అభినందించారు.

# ఓ వైపు బంగ్లాదేశ్.. మరో వైపు పాకిస్తాన్

**బంగ్లాదేశ్ వ్యవస్థాపకుడు షేక్ ముజిబుర్ రెహమాన్ పాకిస్తాన్ విషయంలో చాలా కఠినంగా ఉండేవారు. బంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడంతో పాకిస్తాన్ అధ్యక్షుడు జుల్ఫికార్ అలీ భుట్టోతో మాట్లాడేందుకు షేక్ ముజిబుర్ రెహమాన్ నిరాకరించారు. పాకిస్తాన్ మొదట బంగ్లాదేశ్ స్వాతంత్ర్యాన్ని తిరస్కరించింది. తర్వాతి రోజుల్లో పాకిస్తాన్ వైఖరి మారింది.**



1974 ఫిబ్రవరిలో ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్ సమ్మిట్ లాహోర్‌లో జరిగింది.జుల్ఫికార్ అలీ భుట్టో అప్పుడు ప్రధానమంత్రిగా ఉన్నారు.ముజిబుర్ రెహమాన్‌కు అధికారిక ఆహ్వానాన్ని పంపించారు. ముజిబ్ మొదట హాజరు కావడానికి నిరాకరించినా తరువాత అంగీకరించారు.పాకిస్తాన్ 1974 ఫిబ్రవరి 22న బంగ్లాదేశ్‌ను గుర్తించింది. భుట్టో ఈ గుర్తింపును 'ఆర్గనైజేషన్ ఆఫ్ ఇస్లామిక్ కాన్ఫరెన్స్'లో ప్రకటించారు."అల్లా కోసం మా దేశ పౌరుల తరఫున మేం బంగ్లాదేశ్‌ను దేశంగా గుర్తిస్తున్నాం. రేపు ఒక ప్రతినిధి బృందం వస్తుంది. 7 కోట్ల మంది ముస్లింల తరఫున మేం వారిని ఆలింగనం చేసుకుంటాం" అని జుల్ఫికార్ అలీ భుట్టో అన్నారు.అయినప్పటికీ రెండు దేశాల మధ్య సంబంధాలు పూర్తిస్థాయిలో దారినపడలేదు.కానీ, ఇప్పుడు సుమారు 52 ఏళ్ల తరువాత రెండు దేశాల మధ్య పరిస్థితులు మారుతున్నట్లు కనిపిస్తున్నాయి.షేక్ హసీనా అధికారం కోల్పోయిన తర్వాత బంగ్లాదేశ్, పాకిస్తాన్ మధ్య చారిత్రక దూరం తగ్గుతున్నట్లు కనిపిస్తోంది.బంగ్లాదేశ్‌లో ఇంక్విలాబ్ మంచ్ నాయకుడు ఉస్మాన్ హాదీ డిసెంబర్ 18న మరణించారు.డిసెంబర్ 12న ఢాకాలో గుర్తు తెలియని దుండగులు ఆయనపై కాల్పులు జరిపారు. గతవారం.. బంగ్లాదేశ్‌లో ఫ్యాక్టరీ కార్మికుడైన హిందూ యువకుడిని ఒక గుంపు కొట్టి చంపింది.ఈ సంఘటన తర్వాత భారత్ బంగ్లాదేశ్ సంబంధాల్లో ఉద్రిక్తత పెరిగింది. ఆ తర్వాతి పరిణామాలతో రెండు దేశాల మధ్య వీసా సేవలను తాత్కాలికంగా నిలిపివేశారు.డిసెంబర్ 20న, పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ మాజీ అధ్యక్షుడు అమీర్ సిరాజ్ ఉల్ హక్ బంగ్లాదేశ్ యువతను ప్రశంసిస్తూ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో ఒక పోస్ట్ పెట్టారు.

"బంగ్లాదేశ్‌లోని విద్యావంతులు, ధైర్యవంతులైన యువత అఖండ భారత్ అనే ఆలోచనను ధ్వంసం చేసింది. భారత్ ఈ ప్రాంతంలో అస్థిరతను సృష్టిస్తోంది. కెనడా, పాకిస్తాన్ తర్వాత బంగ్లాదేశ్‌లో భారత్ సీమాంతర ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ, హత్యలు చేస్తోందనే ఆరోపణలు వచ్చాయి" అని ఆయన అందులో రాశారు.ఉస్మాన్ హాదీ హంతకులు భారత్‌లో తలదాచుకున్నారని బంగ్లాదేశ్‌లోని సోషల్ మీడియాలో వదంతులు వ్యాపించాయి.అయితే దీనిపై బంగ్లాదేశ్ పోలీసులు కానీ, ప్రభుత్వం కానీ అధికారికంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు.రెండు దేశాల్లోనూ సామాజిక మాధ్యమాల్లో విస్తరిస్తున్న వదంతులు భారత్ బంగ్లా మధ్య దౌత్య సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి.బంగ్లాదేశ్‌లోని భారత్ దౌత్య కార్యాలయాల ఎదుట నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి.హిందూ యువకుడి హత్యను నిరసిస్తూ దిల్లీలోని బంగ్లాదేశ్ రాయబార కార్యాలయం ఎదుట ఆందోళన జరిగింది.భారత్‌కు వ్యతిరేకంగా బంగ్లాదేశ్ సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంపై భారత విదేశీ వ్యవహారాల శాఖ డిసెంబర్ 17న స్పందించింది"బంగ్లాదేశ్‌లో ఇటీవలి కొన్ని సంఘటనలకు సంబంధించి ఛాందసవాద శక్తులు చేసిన తప్పుడు వాదనలను మేం తిరస్కరిస్తున్నాం. అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఈ సంఘటనలపై సమగ్ర దర్యాప్తు చేపట్టకపోవడం లేదా భారతదేశంతో ఎలాంటి నిర్దిష్ట ఆధారాలను పంచుకోకపోవడం దురదృష్టకరం" అని తన ప్రకటనలో పేర్కొంది. గతేడాది ఆగస్టులో షేక్ హసీనా బంగ్లాదేశ్ నుంచి పారిపోయి భారత్ వచ్చినప్పటి నుంచి పాక్ బంగ్లాదేశ్ సంబంధాలు మెరుగవడం మొదలైంది.పాక్ బంగ్లాదేశ్ మధ్య దూరం నిరంతరం తగ్గుతున్నట్లు కనిపించే అనేక సంఘటనలు జరిగాయి.1971లో బంగ్లాదేశ్ విముక్తి యుద్ధం తర్వాత నిరుడు నవంబర్‌లో పాక్ బంగ్లా మధ్య తొలిసారి నేరుగా సముద్ర వాణిజ్యం జరిగింది.గతంలో రెండు దేశాల మధ్య సముద్ర వాణిజ్యం సింగపుర్ లేదా కొలంబో ద్వారా జరిగేది."పాకిస్తాన్‌లోని కరాచీ నుంచి బంగ్లాదేశ్‌లోని చిట్టగాంగ్ ఓడరేవుకు నేరుగా కార్గో నౌక చేరుకోవడం ఇదే తొలిసారి. ద్వైపాక్షిక సంబంధాల్లో ఇది కీలకమైన ముందడుగు" అని బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషన్ ఒక ప్రకటనలో పేర్కొంది.బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ హైకమిషనర్ సయ్యద్ అహ్మద్ మరూఫ్ నిరుడు నవంబర్ 6న "పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ పౌరులకు ఉచితంగా వీసాలు ఇస్తాం. వారి వీసా దరఖాస్తులపై 48 గంటల్లోపు నిర్ణయం తీసుకుంటాం. వారు చేయాల్సిందల్లా వెబ్‌సైట్‌లో సమాచారాన్ని అందించడమే. వీసాలలో వ్యాపార, పర్యటక వీసాలున్నాయి. టూరిస్టు వీసా కోసం దరఖాస్తు చేసుకునేవారు రిటర్న్ టికెట్, వసతి గురించి సమాచారం అందిస్తే చాలు" అని చెప్పారు.షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిన తర్వాత బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ కీలకమైన రాజకీయ శక్తిగా ఎదుగుతున్నట్లు కనిపిస్తోంది. పాకిస్తాన్ జమాత్ ఏ ఇస్లామీ, బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మధ్య సైద్ధాంతిక సారూప్యత ఉంది. బంగ్లా విముక్తి యుద్ధంలో భారత్ పాత్రను జమాత్ ఏ ఇస్లామీ ప్రశ్నిస్తోంది.షేక్ హసీనా నిష్క్రమణ తర్వాత ఢాకాలోని బంగ్లాదేశ్ విముక్తి యుద్ధానికి చెందిన చారిత్రక వారసత్వంపై దాడులు, విధ్వంసం జరిగాయి.బంగ్లాదేశ్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ ముజిబుర్ రెహమాన్ ఇంటిపై దాడి జరిగింది.ముహమ్మద్ యూనస్ తాత్కాలిక ప్రభుత్వానికి బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ మద్దతు ఇస్తోంది."1971లో మా వైఖరి సూత్రప్రాయంగా ఉంది. భారత్ ప్రయోజనాల కోసం మేం స్వాతంత్ర్యం కోరుకోలేదు. పాకిస్తాన్ మాకు ఓటుహక్కు కల్పించాలని కోరుకున్నాం. అలా జరిగి ఉండకపోతే చాలా దేశాల మాదిరే గెరిల్లా యుద్ధంతో స్వాతంత్ర్యం సిద్ధించేది" అని 2025 ఫిబ్రవరిలో బంగ్లాదేశ్ వార్తా వెబ్‌సైట్ ప్రథమ్ అలోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో బంగ్లాదేశ్ జమాత్ ఏ ఇస్లామీ చీఫ్ షఫీకుర్ రెహమాన్ చెప్పారు."మనం ఎవరి ద్వారా అయినా స్వాతంత్ర్యం పొందితే, లేదంటే ఎవరి తరఫునైనా స్వాతంత్ర్యం పొందితే అది ఒక భారాన్ని వదిలించుకుంటూ మరో భారాన్ని మోయడం ప్రారంభించినట్లవుతుంది. 53 ఏళ్లుగా బంగ్లాదేశ్ విషయంలో ఇది నిజం కాదా? ఒక పార్టీని ఇష్టపడని దేశం మాట మేమెందుకు వినాలి? ఆ దేశం కోరుకోక పోతే మేం అధికారంలోకి రాకూడదా? ఒక స్వతంత్ర దేశంలో ఇలాంటి పరిస్థితి ఉండాలా? ఇదంతా వినడానికి ఇకపై బంగ్లాదేశ్ యువత ఏ మాత్రం సిద్ధంగా లేదు" అని ఆయన అన్నారు.బంగ్లాదేశ్‌లో ప్రస్తుత పరిస్థితుల వల్ల భారత్‌కు ముప్పు పెరగవచ్చని ఆయన అన్నారు. 54 ఏళ్ల వాజీద్ అమెరికాలో నివసిస్తున్నారు."ఇది భారతదేశానికి తీవ్ర ఆందోళన కలిగించే విషయం. అవామీ లీగ్ ప్రభుత్వం భారత దేశ తూర్పు సరిహద్దులను అన్ని ఉగ్రవాద కార్యకలాపాల నుంచి సురక్షితంగా ఉంచింది.బంగ్లాదేశ్‌తో వేగంగా క్షీణిస్తున్న సంబంధాలు భారతదేశానికి మూడు వైపులా సవాలును విసురుతున్నాయి. 4వేల కిలోమీటర్ల పొడవైన సరిహద్దులో చొరబాటు ముప్పు పెరుగుతుంది. భారత వ్యతిరేక శక్తులు సరిహద్దు వెంబడి స్థావరాలను ఏర్పాటు చేసుకునే ప్రమాదం ఉంది" అని జాకబ్ రాశారు.భారతదేశం, బంగ్లాదేశ్ మధ్య ఉద్రిక్తతలను పాకిస్తాన్, చైనా ఆసరాగా చేసుకుంటున్నాయి. బంగ్లాదేశ్‌లో పాకిస్తాన్ జోక్యం పెరిగింది. ఈ ఏడాది జూన్‌లో చైనాలోని కున్మింగ్‌లో చైనా ఉప విదేశాంగ మంత్రి సున్ వీడాంగ్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ విదేశాంగ కార్యదర్శుల మధ్య జరిగిన త్రైపాక్షిక సమావేశం భారతదేశానికి ఆందోళనకర సూచన. దీని తర్వాత 2024 చివరిలో పాకిస్తాన్ నేవీకి చెందిన నౌక చిట్టగాంగ్ పోర్టుకు వచ్చింది. ముహమ్మద్ యూనస్ ప్రభుత్వం చైనాతో తన బంధాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది" అని ఆయన తన కథనంలో రాశారు."ఏ కోణం నుంచి చూసినా, ప్రస్తుత పరిస్థితి భారతదేశానికి ఉపయోగకరంగా లేదు. ఈ ఉద్రిక్తత బంగ్లాదేశ్ ప్రజల ప్రయోజనాలను మరింత దెబ్బతీస్తుంది. భారతదేశంతో పేలవమైన సంబంధాలు బంగ్లాదేశ్‌కు మరింత హాని కలిగిస్తాయని భావించడం తప్పుడు అంచనా కావచ్చు" హేమీమోన్ జాకబ్ రాశారు.షేక్ హసీనా 2024 ఆగస్టు నుంచి భారతదేశంలో నివసిస్తున్నారు. హసీనాకు బంగ్లాదేశ్‌లో మరణశిక్ష విధించారు.షేక్ హసీనాను అప్పగించాలని భారతదేశాన్ని బంగ్లాదేశ్‌లోని మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని తాత్కాలిక ప్రభుత్వం కోరుతోంది.కానీ భారత ప్రభుత్వం ఈ డిమాండ్‌ను అంగీకరించలేదు. దీనిపై బంగ్లాదేశ్ ప్రభుత్వం పదేపదే తన అసంతృప్తిని వ్యక్తం చేస్తోంది.

## ఇవాళ.. రేపు నీరు బంద్

సంబంధిత అధికారులు మరమ్మతులు చేపట్టనున్నారు. కనుక నగరవాసులు జాగ్రత్తగా నీటిని వాడుకోవాలని, అందుకు తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలిని కొన్ని ఏరియాల ప్రజలకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై బోర్డ్ ఒక ప్రకటనలో వెల్లడించింది.

**నీటిసరఫరా నిలిచిపోయే ప్రాంతాలివే..**

పైప్‌లైన్ రిపేర్ పనుల కారణంగా నీటి సరఫరా నిలిచిపోయే ప్రాంతాలు మీర్ ఆలం, కిషన్ బాగ్, బాల్‌శెట్టి ఖేత్, మొఘల్‌పురా, జహానుమా, ఫలక్‌నుమా, బహదూర్‌పురా, మెహబూబ్ మాన్షన్, సంతోష్ నగర్, సైదాబాద్, చంచల్‌గూడ, వినయ్ నగర్, అస్మాన్‌గఢ్, యాకుత్‌పురా, బోగులకుంట, నారాయణగూడ, అడిక్‌మెట్ రిజర్వాయర్, శివం రిజర్వాయర్, చిలకలగూడ రిజర్వాయర్, అలీబాద్ రిజర్వాయర్, రియాసత్ నగర్ ట్యాంక్ పరిధిలోని ప్రాంతాలో డిసెంబర్ 27న ఉదయం 6 నుంచి 28న సాయంత్రం 6 గంటల వరకు నీటి సరఫరా నిలిచిపోనుంది.ఈ ఏరియాలతో పాటు దిల్‌సుఖ్ నగర్ లోని కొన్ని ప్రాంతాలు, హార్డ్‌వేర్ పార్క్, జల్పల్లి, తుక్కుగూడ, ఫ్యాబ్ సిటీ, మన్నెగూడ వంటి ప్రాంతాల్లో నీటి సరఫరా ఉండదని అధికారులు ఆ ప్రాంతాల వారిని అప్రమత్తం చేశారు. నీటి కొరత ప్రభావిత ప్రాంతాల్లోని వినియోగదారులు నీటిని అత్యంత పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

**జలమండలి హెల్ప్ లైన్ నెంబర్**

నీటి ఎద్దడి తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో ఉండేవారు లేదా అపార్ట్‌మెంట్లలో ఉంటున్నవారు HMWSSB మొబైల్ యాప్ ద్వారా లేదా వారి అధికారిక వెబ్‌సైట్ ద్వారా పెయిడ్ వాటర్ ట్యాంకర్ల కోసం ముందస్తుగా బుక్ చేసుకోవచ్చు. అయితే, నీటి సరఫరా నిలిపివేత సమయంలో ట్యాంకర్లకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. కనుక సాధ్యమైనంత వరకు ముందే నీటిని నిల్వ చేసుకోవడం మంచిది. ఏవైనా అత్యవసర సమాచారం లేక ఫిర్యాదుల కోసం జలమండలి కస్టమర్ కేర్ నంబర్ 155313 కు కాల్ చేయవచ్చు. ఈ నంబర్‌తో పాటు 040 23300114 లేదా 66993000 నంబర్లకు కూడా కాల్ చేసి వివరాలు తెలుసుకోవచ్చు.

## నైజీరియా ఐసిస్ స్థావరాలపై..

దాడులు జరిగాయని చెప్పారు. ఈశాన్య నైజీరియాలో చురుకుగా ఉన్న ఐసిస్ ఉగ్రవాదుల స్థావరాలను లక్ష్యంగా చేసుకున్నాం. ఈ రోజు రాత్రి కమాండర్ ఇన్ చీఫ్ ఆదేశాల మేరకు ఈశాన్య నైజీరియాలో ఐసిస్ ఉగ్రవాదులను లక్ష్యంగా చేసుకున్నాం. అక్కడ ఉగ్రవాదుల ఏరివేత లక్ష్యంగా దాడులు జరిపాం' అని పేర్కొన్నారు.ఈ ఉగ్రవాదులు అమాయక క్రైస్తవులను లక్ష్యంగా చేసుకుని క్రూరంగా హత్య చేస్తున్నారని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోపించారు. ఈ విధమైన హింస స్థాయి అనేక సంవత్సరాలుగా, శతాబ్దాలుగా కూడా చూడలేదు అన్నారు. ట్రంప్ ప్రకారం, క్రైస్తవుల హత్యలు ఆగకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆయన ముందే ఈ ఉగ్రవాదులను హెచ్చరించారు.ట్రంప్ తన సందేశంలో మరో విషయాన్ని స్పష్టం చేశారు. 'ఈ విషయంలో నేను ముందే ఉగ్రవాదులను హెచ్చరించాను. వారు క్రైస్తవుల ఊచకోతను ఆపకపోతే భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించినా పరిస్థితిలో మార్పు రాలేదు. ఈ రోజు రాత్రి నేను చెప్పిందే జరిగింది.' అన్నారు.అధ్యక్షుడు ట్రంప్ ప్రకారం, ఈ సైనిక చర్యలో అమెరికా అనేక ఖచ్చితమైన వైమానిక దాడులు చేసింది. అమెరికా రక్షణ శాఖ ఈ చర్యను చేపట్టిందని చెప్పారు. 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్ అనేక పర్ఫెక్ట్ స్ట్రైక్స్ చేసింది. ఇలాంటిది కేవలం యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా మాత్రమే చేయగలదు' అని పేర్కొన్నారు.

**ఉగ్రవాదంపై కఠిన వైఖరి**

ఈ చర్య ఉగ్రవాదంపై తన కఠిన వైఖరిని ప్రతిబింబిస్తుందని అమెరికా అధినేత ట్రంప్ చెప్పారు. 'నా నాయకత్వంలో మన దేశం ఇస్లామిక్ ఉగ్రవాదాన్ని పెరగనివ్వదు. దీనితో పాటు అమెరికా సైన్యం అద్భుతం చేసింది. వారికి క్రిస్మస్ శుభాకాంక్షలు. దేవుడు మన సైన్యాన్ని ఆశీర్వదించాలి. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు, చనిపోయిన ఉగ్రవాదులకు కూడా క్రిస్మస్ శుభాకాంక్షలు' అని ట్రంప్ తనదైనశైలిలో క్రిస్మస్ విషెస్ తెలిపారు కాగా, అమెరికన్ ఆఫ్రికా కమాండ్ నైజీరియాలోని సోకోటోలో ఐసిస్ పై జరిగిన చర్య నైజీరియా అధికారుల అభ్యర్థన మేరకు జరిగిందని క్లారిటీ ఇచ్చింది. అంటే అమెరికా నేరుగా రంగంలోకి దిగలేదని, నైజీరియా సాయం కోరడంతో చర్యలు చేపట్టినట్లు స్పష్టమవుతోంది. ఉగ్రవాదులు ఎక్కడున్నా ఉపేక్షించేది లేదని ట్రంప్ సైతం హెచ్చరించారు.

## రౌడీయిజం చేస్తే రాష్ట్ర బహిష్కరణే

వైకుంఠమైన శ్రీవేంకటేశ్వరస్వామి నెలకున్న ఈ ప్రాంత పవిత్రతను కాపాడేలా పోలీసులు చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలీసు వ్యవస్థ అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. భక్తులకు ఎక్కడా చిన్న అసౌకర్యం కలగకుండా, ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**రౌడీయిజంపై ఉక్కుపాదం**

రాష్ట్రంలో శాంతిభద్రతల విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కొందరు రాజకీయ ముసుగులో ఉండి రౌడీయిజం చేస్తామంటే కుదరదని... సెటిల్‌మెంట్లు, బెదిరింపులకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని అన్నారు. రౌడీయిజం చేసే వారిని రాష్ట్ర బహిష్కరణ చేస్తామని హెచ్చరించారు. అక్రమాలకు పాల్పడితే సొంత పార్టీ వారైనా సరే జైలుకు పంపిన చరిత్ర తమదని సీఎం వ్యాఖ్యానించారు. గత ప్రభుత్వం హయాంలో శాంతిభద్రతలు పూర్తిగా భ్రష్టు పట్టాయని, తిరుమల పవిత్రతను దెబ్బతీశారని విమర్శించారు. రోడ్లు బ్లాక్ చేయటం, రప్పా రప్పా లాడించటం ఏమిటో ఎవరికీ అర్థం కావటం లేదన్నారు. బంగారు పాళ్యంలో మామిడి కాయలు తొక్కించారని.. గుంటూరులో ఓ వ్యక్తిని కాన్వాయ్ కింద తొక్కించి పొదల్లో పారేసి పోయారని అన్నారు. ఆ తర్వాత అంబులెన్సులో తీసుకెళ్లి చంపేశారని వారి బంధువులతో చెప్పించారని సీఎం వ్యాఖ్యానించారు. ఈ తరహా ఘటనల్లో సీసీ కెమెరాలు, డ్రోన్ల ద్వారా ఆధారాలు పెట్టుకోవాలన్నారు. రోడ్లు బ్లాక్ చేయడం, కత్తులతో జంతు బలులు ఇచ్చి పోస్టర్లపై రక్తం చల్లి సమాజాన్ని భయభ్రాంతులకు గురిచేసే సంస్కృతిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వ్యక్తిత్వ హననానికి పాల్పడుతూ, అసభ్య పోస్టులు పెట్టే వారిపై ప్రభుత్వం నిఘా ఉంచిందని సీఎం తెలిపారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షాల్లో ఎవరూ ఇలాంటి చర్యలకు పాల్పడటం లేదని, కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై కొందరు బురద చల్లే ప్రయత్నం చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తిరుపతిలో గంజాయి, డ్రగ్స్ నియంత్రణకు కృషి చేస్తున్న పోలీసులను సీఎం అభినందించారు. ఎర్ర చందనం స్మగ్లింగ్ అరికట్టడంలోనూ, పీడీ యాక్టుల అమలులోనూ పోలీసులు చూపుతున్న చొరవను ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్త సహా ఇతర సీనియర్ అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

## బరాబర్ నా తండ్రి పేరు..

కానీ రేవంత్ రెడ్డి మాత్రం దొంగ పనులు, లంగా పనులు చేసి, ఓటుకు నోటు కేసులో బ్యాగులు మోస్తూ దొరికిపోయి జైలుకు వెళ్లారని విమర్శించారు. ఢిల్లీ పెద్దలకు పైసలు ఇచ్చి ముఖ్యమంత్రి పదవి తెచ్చుకున్నారని ఆరోపించారు. సీఎం పదవిలో ఉన్న వ్యక్తికి సంతోషం ఉండాలి కానీ, ప్రజలకు ఇచ్చిన హామీల గురించి అడిగితే ఏడుపు మొహం పెట్టి ఎదురుదాడి చేయడం విడ్డూరంగా ఉందన్నారు.అసెంబ్లీకి రావాలంటూ కేసీఆర్‌కు రేవంత్ సవాల్ విసరడంపై కేటీఆర్ స్పందిచారు. కేసీఆర్ గారు బయటకు వచ్చి కేవలం ఒక ప్రెస్ మీట్ పెడితేనే ముఖ్యమంత్రికి ముచ్చెమటలు పట్టి చలిజ్వరం వచ్చింది. ఇక ఆయన అసెంబ్లీకి వస్తే రేవంత్ రెడ్డికి గుండె ఆగి చస్తాడు అని ఘాటుగా వ్యాఖ్యానించారు. కనకపు సింహాసనంపై శునకాన్ని కూర్చోబెట్టినట్లుగా నేడు తెలంగాణ పరిస్థితి తయారైందని ఆవేదన వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి తీరు మార్చుకోకపోతే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. తన విద్యాభ్యాసంపై రేవంత్ చేసిన విమర్శలను కూడా కేటీఆర్ తిప్పికొట్టారు. తాను గుంటూరులో ఇంటర్ చదివితే రేవంత్ కు ఎందుకు నొప్పని, తాను ప్రపంచమంతా చదువుకున్నానని చెప్పారు. తాను ఆంధ్రాలో చదివితే తప్పని అంటున్న రేవంత్, ఆంధ్రా నుంచి అల్లుణ్ణి తెచ్చుకోవచ్చు కానీ తప్పులేదా అని ప్రశ్నించారు. రేవంత్‌ను ఇకపై చిట్టి నాయుడు అనడమే కాకుండా భీమవరం బుల్లోడు అని పిలవాలన్నారు. తన తండ్రి పేరు చెప్పుకోవడంలో గర్వపడుతున్నానని, తెలంగాణ తెచ్చిన మొనగాడు కాబట్టే బరాబర్ పేరు చెప్పుకుంటానని, రేవంత్ కూడా మంచి పనులు చేస్తే ఆయన పిల్లలు పేరు చెప్పుకుంటారని, లేదంటే మనవడు కూడా పేరు చెప్పుకోడన్నారు.

# జన సంద్రమైన యాదగిరిగుట్ట

- శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి నిత్యరాబడి రూ.35,20,538

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 26:**



శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయంలో భక్తుల రద్దీ కొనసాగుతోంది. వరుస సెలవులు రావడంతో శ్రీనారసింహుడి దర్శనానికి వస్తున్న భక్తులతో యాదగిరిగుట్ట సందడిగా మారింది. స్వామివారి శీఘ్ర దర్శనానికి 3 గంటలు,అతిశీఘ్ర దర్శనానికి గంటలకుపైగా సమయం పట్టినట్లు ఆలయ అధికారులు తెలిపారు. గత రెండు రోజులుగా శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి కొండపైన,కొండ కింద పలు ప్రాంతాల్లో ఎటు చూసినా భక్తుల రద్దీ కనిపించింది. భారీగా తరలివచ్చిన భక్తులు స్వామి,అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. కొండపైకి వెళ్లే ఘాట్‌రోడ్డు ప్రాంతంలో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. రేపు, ఎల్లుండి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**నేత్రపర్వంగా ఊంజల్ సేవ..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో శ్రీఆండాల్ అమ్మవారికి ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అమ్మవారికి ప్రీతికరమైన రోజు కావడంతో శ్రీపాంచరాత్రాగమన ప్రకారం కొండపైన అద్దాల మండపంలో ఊంజల్ సేవను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా భక్తులు అమ్మవారికి మంగళహారతులు ఇచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.



**యాదగిరీశుడికి నిత్యపూజలు..**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారికి నిత్యపూజలు కొనసాగుతున్నాయి. శుక్రవారం తెల్లవారుజామున ఆలయాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతం, అర్చనను శాస్త్రోక్తంగా నిర్వహించిన అనంతరం భక్తులకు దర్శనాలకు అనుమతించారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఆలయంలో జరిగిన శ్రీసుదర్శన నారసింహ హోమం, నిత్యకల్యాణం, నిత్య బ్రహ్మోత్సవం, వెండి జోడి సేవ, స్వర్ణ పుష్పార్చన, శ్రీసత్యనారాయణస్వామి వ్రత పూజలు నిర్వహించారు. అనంతరం కొండపైన కొలువైన శ్రీపర్వతవర్ధినీ సమేత రామలింగేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాతగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారిని దర్శించుకొని ఆలయంలో జరిగిన నిత్యపూజలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసోత్సవాల సందర్భంగా గోదాదేవికి తిరుప్పావై నిర్వహించగా మహిళా భక్తులు మంగళహారతులతో వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి నిత్యరాబడి రూ.35.20లక్షలు..**

శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారికి శుక్రవారం నిత్యరాబడిలో భాగంగా రూ.35,20,538 ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. ప్రధాన బుకింగ్ ద్వారా రూ.1,73,150, బ్రేక్ దర్శనం ద్వారా రూ.2,94,900, శ్రీసత్యనారాయణ వ్రతాల ద్వారా రూ.1,59,000, రూ.150 వీఐపీ దర్శనం ద్వారా రూ.5,25,000, కొండపైకి వాహన ప్రవేశం ద్వారా రూ.6,71,000, సువర్ణ పుష్పార్చన ద్వారా రూ.79,916, ప్రసాద విక్రయం ద్వారా రూ.11,61,020, కల్యాణకట్ట ద్వారా రూ.65,000తోపాటు వివిధ శాఖలు, పాతగుట్ట ఆలయం ద్వారా ఆదాయం సమకూరినట్లు అధికారులు తెలిపారు.

**స్వామి వారి సేవలో..**

శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని కంటోన్మెంట్ ఎమ్మెల్యే గణేష్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేయగా, అధికారులు స్వామి వారి లడ్డు ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు.

# మహిళా క్రికెట్ లో కొత్త శకానికి బాటలు వేస్తున్న కావ్యశ్రీ

- బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**జయభేరి, మేడిపల్లి :**



మేడ్చల్ నియోజకవర్గం మేడిపల్లి వార్డ్ పరిధిలోని పర్వతాపూర్ సాయి ఐశ్వర్య కాలనీలో నివాసముండే సుజాత శ్రీనివాస్ నాయక్ దంపతుల కుమార్తె కావ్య శ్రీ మహిళా క్రికెట్లో తెలంగాణ రాష్ట్ర కెప్టెన్గా రాణించి భారత అండర్ 19 టీం తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్న కావ్యశ్రీ కు తన వైయస్సార్ ట్రస్ట్ ద్వారా 50వేల రూపాయల సహాయాన్ని అందించిన సుదర్శన్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలో సమున్నత స్థానానికి చేరుతున్న భారతదేశం కీర్తి పతాకను ఎగరవేయడంలో మహిళా మణులు కూడా తమ వంతు పాత్రను పోషించడం గర్వ కారణం. రెక్కలు విప్పిన విహంగంలా ఆకాశమే హద్దుగా మహిళా క్రికెట్లో దూసుకెళ్తున్న కావ్యశ్రీ. సమాజంలో అమ్మాయిలకు ఉండే అనేక ఆటుపోట్లను ఇబ్బందులను సగర్వంగా ఎదిరించి జాతీయస్థాయిలో రాణిస్తున్న కావ్య శ్రీ కి వెన్నుముకగా నిలిచి అన్ని విధాలుగా అండగా ఉన్న తల్లిదండ్రులు సుజాత మరియు శ్రీనివాస్ నాయక్ గార్లు గొప్ప చైతన్యవంతులు. ఈ తల్లిదండ్రులు తమ కుమార్తె ఇష్టాన్ని గౌరవించి ముందుకెళ్లడంలో అందించిన ప్రోత్సాహం సమాజంలో మిగతా తల్లిదండ్రులకు స్ఫూర్తిదాయకం. కావ్య శ్రీ కూడా శారీరక శ్రమతో కూడిన క్రికెట్ లాంటి రంగాన్ని ఎంచుకొని ముందుకు సాగుతున్న క్రమంలో శారీరకంగా దెబ్బలు (లిగ్మెంట్ టైర్) తగిలినప్పటికీ మనోధైర్యంతో ముందుకెళ్లడం అభినందనీయం. కావ్య శ్రీ మా ప్రాంత బిడ్డ అయినందుకు నాకు కూడా గర్వంగా ఉంది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు రామోజీ, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు బండారు పవన్ రెడ్డి, ఎస్సీ మోర్చా అధ్యక్షులు కర్ణాకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు గోంగూల బాలేష్, జిల్లా సెక్రటరీ జైపాల్ రెడ్డి, వార్డ్ జనరల్ సెక్రటరీ బల్ రెడ్డి, ఉపాధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ నాయకులు గూడెం సత్యనారాయణ గౌడ్, శేఖర్ గౌడ్, BJYM మోహన్ యాదవ్, జస్వంత్ గౌడ్, సాయి బిజెపి నాయకులు పాల్గొనారు.

# మహిళలకు ముగ్గుల పోటీలు

- ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ & కొమిరిశెట్టి ఫౌండేషన్

**జయభేరి, శేరిలింగంపల్లి :**



మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా శుక్రవారం హఫీజ్ పేట విలేజిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ.. "పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు" అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము" అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు" అని అన్నారు. ఈ పోటీలలో శ్రీమతి విజయలక్ష్మి మరియు రమ్య గార్లు విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు ఆషా, రాధ ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి పాల్గొన్నారు.





# పెళ్లైన యువకుడితో ప్రేమ.. చివరికిలా..

**జయభేరి, సైదాపూర్, డిసెంబర్ 26:**

కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలోని శివరాంపల్లి గ్రామంలో నవంబర్ 14న ఇంటర్ విద్యార్థిని రెడ్డి అర్చన(16) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుందని తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతురాలు తండ్రి రెడ్డి రాజు తన కూతురు కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో కంప్లైంట్ నమోదు చేశాడు. అయితే ఈ ఆత్మహత్యపై పోలీసులుకు అనుమానం రావడంతో అన్ని కోణాల్లో విచారణ జరపగా.. పేరెంట్స్ హత్య చేసినట్టు తేలింది. పోలీసుల వివరాల ప్రకారం.. మృతురాలు రెడ్డి అర్చనకు అదే గ్రామానికి చెందిన పోలు అనిల్ అనే వ్యక్తితో ప్రేమ వ్యవహారం ఉంది. అది గమనించిన కుటుంబ సభ్యులు కూతురిని తన వైఖరి మార్చుకోవాలని కోరారు. కానీ ఆమె వినలేదు. ఈ క్రమంలో కుటుంబం పరువు పోతుందని భావించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారం అర్చన ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో మృతురాలు తండ్రి రాజు, తల్లి లావణ్య ఇంట్లో ఉన్న పురుగుల మందును బలవంతంగా తాగించారు. తర్వాత గొంతు నులిమి హత్య చేశారు. కడుపు నొప్పి బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులను నమ్మించారు. పోలీస్ స్టేషన్‌లో కూడా ఇలానే ఫిర్యాదు చేశారు. తప్పుడు కంప్లయింట్ చేసి ఆత్మహత్యగా చిత్రీకరించేందుకు ప్రయత్నాలు చేశారు. పోలీసులకు అనుమానం రావడంతో అన్ని కోణాల్లో విచారణ చేశారు. తర్వాత నిందితులు పోలీసుల విచారణలో నేరం ఒప్పుకోవడంతో అర్చన తల్లిదండ్రులపై మర్డర్ కేసు నమోదు చేసి అరెస్టు చేశారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. 11 మంది అరెస్ట్



**జయభేరి, పల్నాడు :**

చిలకలూరిపేట మండలం బొప్పూడి గ్రామ పరిధిలోని కళ్యాణం మండపం పక్కన గల ఒక డాబా ఇంటిలో కోత ముక్క పేకాటాడుతున్నరని రాబడిన సమాచారం మేరకు చిలకలూరిపేట రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ జి అనిల్ కుమార్ వారి సిబ్బంది సహాయంతో అక్కడికి వెళ్లి కోత ముక్క ఆడుతున్న 11 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 1,25,700/ నగదు, ఆరు సెల్ఫోన్లు, రెండు కార్లు స్వాధీన పరుచుకొని కేసు నమోదు చేసారు.



# విద్యార్థిని అభినందించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి

**జయభేరి, కాప్రా :**

కాప్రా డివిజన్ కి చెందిన పేస్ స్కూల్‌లో చదువుతున్న ఎ. వీరారెడ్డి కుమార్తె స్నేహలత రెడ్డి అంకితభావంతో కూడిన, ఆశాజనకంగా ఉండే ప్రొఫెషనల్ టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి. ఒక సాధారణ అభిరుచిగా ప్రారంభమైనది త్వరలోనే లోతైన అభిరుచిగా రూపాంతరం చెందింది, ఆమె స్థిరమైన కృషి, క్రమశిక్షణ ద్వారా, ఆమె తల్లిదండ్రులకు, ఆమె పాఠశాలకు అనేక పురస్కారాలను తెచ్చిపెట్టింది. ఆమె U17 విభాగంలో CBSE క్లస్టర్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ (2024-25)లో టీమ్ కెప్టెన్‌గా తన పాఠశాలకు ప్రాతినిధ్యం వహించింది, అక్కడ ఆమె జట్టు క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకుంది, దగ్గరి మ్యాచ్‌లో తృటిలో ఓడిపోయింది. కరీంనగర్‌లోని ఆల్ఫోర్స్ హై స్కూల్‌లో జరిగిన 2025-26 CBSE క్లస్టర్ TT టోర్నమెంట్‌లో, ఆమె సెమీఫైనల్స్‌కు చేరుకుని కాంస్య పతకాన్ని సాధించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నివాసంలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. స్నేహలత అనేక ఇంటర్‌స్కూల్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్‌లలో కూడా పాల్గొంది, అక్కడ ఆమె తెలంగాణ నుండి అనేక మంది రాష్ట్ర స్థాయి ఆటగాళ్లను అధిగమించి, బహుళ ట్రోఫీలను గెలుచుకోవడం ద్వారా అసాధారణ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. ఆమె అంకితభావం, బలమైన పని నీతి మరియు నిరంతర శిక్షణతో, ఆమె క్రమంగా అభివృద్ధి చెందుతోంది. నిస్సందేహంగా టేబుల్ టెన్నిస్‌లో ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉంది. ఈ కార్యక్రమంలో కాప్రా డివిజన్ BRS పార్టీ అధ్యక్షుడు నవీన్ గౌడ్ నాయకులు ఇంద్రయ్యా తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ఘనంగా ఆవిర్భావ వారోత్సవాలు

- పేదల కోసం, కార్మిక, కర్షకుల కోసం పోరాడే పార్టీయే సిపిఐ పార్టీ: మేడిపల్లి మండల కార్యదర్శి రచ్చ కిషన్



**జయభేరి, మేడిపల్లి :**

మేడిపల్లి మండలం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఇందిరానగర్ కాలనీలో పార్టీ జెండా రచ్చ కిషన్, భగత్ సింగ్ నగర్ కాలనీలో పార్టీ జెండాను వి బి బాలరాజ్ మరియు వివేకానంద కాలనీలో సిహెచ్ మాధవి లు పార్టీ జెండాను ఎగరవేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో MCPIU పార్టీ మండల కార్యదర్శి ముడి మార్టిన్ పాల్గొన్నారు. ఈ సమావేశానికి ఉద్దేశించి రచ్చ కిషన్ మాట్లాడుతూ భారతదేశంలో 1925 ఆవిర్భవించి దేశ స్వతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు ప్రాణ త్యాగాలు చేసి స్వాతంత్రం కోసం దేశంలో ఉన్న కార్మికులు కర్షకులను ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమం చేసిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ అని తెలిపారు. నాటి నుండి నేటి వరకు పేద మధ్యతరగతి ప్రజల పక్షాన ఉంటూ ప్రజా వ్యతిరేక విధానాలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ అనేక పోరాట రూపకల్పన చేసింది సిపిఐ పార్టీ అని అన్నారు. పేద ప్రజల సమస్యలను పరిష్కరించడం ఒక్క సీపీఐకే దక్కుతుందని తెలిపారు. ప్రజల యొక్క సమస్యలను పోరాటాల ద్వారా సఫలీకృత విజయాలను తెస్తోందని ప్రజల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చి పరిష్కరించే దిశగా ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు న్యాయం చేకూర్చడం ఒక సిపిఐ కు మాత్రమే దక్కుతుందని సిపిఐ తో పాటు దానికి అనుబంధమైన సంఘాల ద్వారా వివిధ రకాల ఉద్యోగులకు న్యాయం చేకూర్చడం జరిగిందన్నారు. మతోన్మాద బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్వహించాలని, ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న ప్రభుత్వాలకు వ్యతిరేకంగా పోరాటాలను నిర్వహిస్తామని నిరంతరం ప్రజల కోసం, వారి సమస్యల కోసం, పేద మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాల కోసం, భారత కమ్యూనిస్టు పార్టీ ఎప్పుడు వారి వెంట ఉండి, ఎన్నో ఉద్యమాలు చేసి, ప్రజల కోసం ప్రజలతో ఉండి పని చేసే పార్టీ మన భారత కమ్యూనిస్టు పార్టీ అని సిపిఐ పార్టీ దేశంలోనే వందేళ్లు చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ అని, సిపిఐ పేదల కోసం,భూముల కోసం, భుక్తి విముక్తి కోసం, పోరాటాలు చేసి కష్టజీవుల సమస్యల పరిష్కారం కోసం త్యాగాలను చేసిన పార్టీ మన సిపిఐ పార్టీ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. మేడిపల్లి మండల కౌన్సిల్ సభ్యులు కే ప్రమీల, దండు రమేష్, భూతం ఐలయ్య,కే మహాలక్ష్మి,జి నాగరాజు, బాపురాజు, ఎండి అన్వర్, దండు మదర్, నర్సమ్మ, నాగమణి సిపిఐ పార్టీ నాయకులు ఇస్తారి, సోమరాజు, వెంకటమ్మ, సత్తమ్మ, పి ఆండాలు, సరిత, నీరజ మౌనిక మరియు భగత్ సింగ్ నగర్ కాలనీవాసులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 26:**

తుర్కపల్లి మండలం గోపాల్ పురం నాగాయపల్లి గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలకు మేకలకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచులు పుట్ట సాయిలు, రాజశేఖర్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పశు వైద్యాధికారి డాక్టర్ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ రెండు గ్రామాల్లో 4379 జీవాలకు ఉచిత నటల నివారణ మందులను పంపిణీ చేసినట్లు తెలిపారు. ఈ మందుల వలన గొర్రెలలో అంతర్పరాన్న జీవులు నశించి, అధిక బరువు ,వ్యాధి నిరోధక శక్తి పునరుత్పత్తి సామర్థ్యం పెరుగుతాయని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్లు శ్రీశైలం, లోకియా, వార్డు సభ్యులు కనకయ్య, కనకమ్మ, దాసరి శ్రీశైలం, పశువైద్య సిబ్బంది రాఘవేంద్ర, షంషద్దీన్, బాలేష్, ప్రవీణ్ పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇల్లును ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, డిసెంబర్ 26:**

ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవంలో పాల్గొంటుంటే లబ్ధిదారుల కళ్లలో ఆనందం కనిపిస్తుందని, అది ప్రజాపాలనలోనే సాధ్యమైందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. యాదగిరిగుట్ట పట్టణంలోని పోచమ్మవాడలో రహీం రజియా దంపతులకు చెందిన ఇందిరమ్మ ఇల్లును శుక్రవారం బీర్ల అయిలయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా వారికి మేకపోతు, పట్టువస్త్రాలను అందజేశారు. అనంతరం బీర్ల అయిలయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా సంక్షేమాభివృద్ధే ధ్యేయంగా ప్రజాపాలన అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు త్వరగా నిర్మాణాలు పూర్తి చేసుకొని,ప్రారంభోత్సవాలు జరుపుకోవాలని సూచించారు. ఆలేరు నియోజకవర్గంలోని ఇల్లు లేని అర్హులందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలనే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఆలేరు నియోజకవర్గం ప్రజలకు ప్రతినిత్యం అండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నానని, రానున్న రోజుల్లో ఆలేరు నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసి తెలంగాణ రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా తీర్చిదిద్దుతానని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నేతలు సుడుగు జీవన్ రెడ్డి,గుండ్లపల్లి భరత్ గౌడ్, బందారపు భిక్షపతి, గౌలీకార్ రాజేష్, బాల్లయ్య, సలామ్, యాకుబ్, ఇమాన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయిలో సత్తా చాటిన సంస్కృతి గ్లోబల్ స్కూల్ విద్యార్థి



**జయభేరి, పరవాడ:**

విశాఖపట్నంలో నవంబర్ 16వ తేదీన ఆక్వా స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీలలో నాలుగు బంగారు పతకాలు సంస్కృతి గ్లోబల్ స్కూల్ చెందిన పదో తరగతి విద్యార్థి జంగం జయదీప్ సాధించారు.డిసెంబర్ 21వ తేదీన కర్ణాటక రాష్ట్రం మంగుళూరులో జరిగిన జాతీయ స్థాయి ఫిన్ స్విమ్మింగ్ పోటీల్లో 50 మీటర్లు ఆప్నియా విభాగం లో రజిత పతకం కైవసం చేసుకొన్న సందర్భంగా జయదీప్ మరియు కోచ్ హరినాథ్ రెడ్డిలను పాఠశాల ప్రిన్సిపాల్ ఎన్.సీతాలక్ష్మి, సీఈవో కె. నిశాంత్ ఘనంగా సన్మానించారు. అంతకు ముందు విజేతకు దువ్వాడ రైల్వే స్టేషన్ నుండి అధ్యాపకులు, విద్యార్థులు, క్రీడా శిక్షకులు పూలమాలలతో సత్కరించి ఘన స్వాగతం పలికి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎన్. సీతాలక్ష్మి మాట్లాడుతు ఈ విజయం వెనుక అందరి సమిష్టి కృషి ఉంది అని సుమారుగా మూడు సంవత్సరాల నుండి జయదీప్ పతకం సాధించడానికి అహర్నిశలు కృషి చెయ్యడం తో పాటు వారి తల్లిదండ్రుల ప్రోత్సహం కూడా ఉందని కొనియాడారు సంస్కృతి గ్లోబల్ స్కూల్ నుండి భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడాకారులను అందించుటకు తమ వంతు కృషి చేస్తమని తెలుపుతూ కార్యక్రమం లో పాల్గొన్నా క్రీడాశిక్షకులకు, ఉపాధ్యాయులకు, క్రీడాకారులకు, అభినందనలు తెలిపారు.

## సుంకరి శెట్టయ్య మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్



**జయభేరి, తుర్కపల్లి, డిసెంబర్ 26:**

తుర్కపల్లి మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు, సీనియర్ నాయకుడు సుంకరి శెట్టయ్య మరణించడంతో ఆయన పార్థివదేహానికి ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుంకరి శెట్టయ్య మృతి చెందడం బాధాకరమని అన్నారు. మండలంలో కాంగ్రెస్ పార్టీకి ఒక పెద్ద దిక్కుగా ఉన్న సెట్టయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పలుగుల శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఎలగల రాజయ్య, భాస్కర్ నాయక్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ డొంకని వెంకటేష్ యాదవ్, మండల ఉపాధ్యక్షుడు పనగట్ల సుదర్శన్ గౌడ్, సర్పంచులు భూక్య రాజారాం నాయక్, సోన్నాయిల రఘు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్

**జయభేరి, హైదరాబాద్:**

తెలంగాణ శీతకాల అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. 2025, డిసెంబర్ 29 నుంచి అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ ఆమోదంతో తెలంగాణ అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు నోటిఫికేషన్ జారీ చేశారు. అసెంబ్లీ సెషన్ ప్రారంభమైన తర్వాత సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహించాలనే దానిపై బీఏసీ బిజినెస్ అడ్వైజరీ కమిటీ, సమావేశంలో నిర్ణయం తీసుకోనున్నారు. ఈ సెషన్‌లో కృష్ణా,గోదావరి నీటి కేటాయింపులు, పాలమూరురంగారెడ్డి సహా పెండింగ్ ప్రాజెక్టులపై సమగ్ర చర్చ నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోన్నట్లు సమాచారం. అలాగే ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రణాళిక గురించి హౌస్‌లో డిస్కస్ చేయనున్నట్లు సమాచారం. ఓ వైపు కృష్ణా, గోదావరి నీటి కేటాయింపుల విషయంలో ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు చేయడం..మరోవైపు ఆయనకు కౌంటర్‌గా అసెంబ్లీకి రావాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసరడంతో ఈ సెషన్‌పై ఉత్కంఠ నెలకొంది. బీఆర్ఎస్ పార్టీ ఓటమి పాలైనప్పటి నుంచి అసెంబ్లీ సమావేశాలకు దూరంగా ఉంటున్న అపొజిషన్ లీడర్ కేసీఆర్, ఈ సారైనా అసెంబ్లీకి వస్తారా లేదా అనే దానిపై ఆసక్తి నెలకొంది.

# హత్య కేసులో ఎడుగురు మంది అరెస్టు

- గంటల వ్యవధిలో కేసును చేదించిన పరవాడ పోలీస్లు

**జయభేరి, పరవాడ:**




పరవాడ పోలీసులు కొన్ని గంటల క్రితం జరిగిన హత్య కేసును రికార్డు సమయంలోనే ఛేదించి, నేరానికి సంబంధించిన ఏడుగురు ముద్దాయిలను అరెస్టు చేశారు. పరవాడ పోలీసుస్టేషను పరిధిలోని లంకెలపాలెం, శ్రీరామనగర్ కాలనీ ప్రాంతంలో డిసెంబరు 23 రాత్రి ఈగల వెంకునాయుడు (39) అనే వ్యక్తిని కొట్టి చంపిన కేసు సంచలం రేపింది.కూర్మన్నపాలెంలోని ఎస్థెటిక్ జిమ్ లో ట్రెయినర్గా పనిచేస్తూ డిసెంబరు 24 ఉదయం అతని శవం కనుగొనబడింది.దీనిపై కుటుంబ సభ్యులు కేసు నమోదు చెయ్యడంతో అనకాపల్లిజిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా పరవాడ డీఎస్పీ విష్ణు స్వరూప్ ల నేతృత్వంలోbపరవాడ సీఐ ఆర్. మల్లికార్జున రావు ఈ కేసు విచారణ చేపట్టారు. సాక్షులను విచారించడం, నేర స్థలాన్ని పరిశీలించడం, సీసీటీవీ ఫుటేజ్, మొబైల్ కాల్ డేటా విశ్లేషించడం ద్వారా సంగతులు బయటపడ్డాయి. ఫలితంగా శుక్రవారం మధ్యాహ్నం 12:00 గంటల సమయంలో ఏడుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. ఎ1 నుండి ఎ4, ఎ7 లను లంకెలపాలెం హైవేపై నున్న మూడు మధుములు జంక్షన్ వద్ద, మిగిలిన ఎ5, ఎ6 లను దురాపూర్, గాజువాక ప్రాంతాల్లో అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు. వారిని కోర్టు ఎదుట హాజరుపరచనున్నారు.

**హత్యకు వెనుక కారణాలు**

ప్రాథమిక విచారణలోతేజ, మృతునికి మధ్య వ్యక్తిగత వైరం ఉందని తెలిసింది.

మృతుడు తేజకు సంబంధించిన ఒక వ్యభిచార వ్యాపార విషయంలో సహకరించకపోవడం, ఇతరులకు మద్దతు ఇవ్వడం వల్ల తేజకు అతనిపై కక్ష పెరిగి అనుచరుడైన ఎ2 కనాటి దేముడు నాయుడు మృతుడిని తరచూ కొట్టడం, తిట్టడం, డబ్బు బలవంతంగా తీసుకోవడం, అవమానకరమైన పనులు చేయమనడం వల్ల కూడా శతృత్వం పెరిగింది.

తేజ, దేముడు నాయుడు మరియు మరికొందరితో మృతుడికి సామూహిక శతృత్వం ఏర్పడిందని దీంతో పథకం ప్రకారం డిసెంబరు 23 రాత్రి నిందితులందరూ దువ్వాడలోని ఒక వైన్ షాప్ వద్ద కలిసి మృతుడిని హత్య చేయాలనే ఉద్దేశంతో పథకం రూపొందించుకున్నారని..

పథకం ప్రకారం ప్రధాన నిందితుడు తేజ మృతుడు వెంకునాయుడు మొబైల్కు ఫోన్ చేసి అర్ధరాత్రి సమయంలో ఇంటి బయటకు రమ్మని అక్కడ వేచి ఉన్న నిందితులు ముందుగానే తెప్పించుకున్న పెద్ద బైండరాయితో అతని ముఖం, తలపై పలుమార్లు కొట్టి హత్య చేశారని పోలీస్ శాఖ వారు తెలిపుతూ నిందితులను కోర్టుకు హాజరు చేస్తాము అని అన్నారు.



## నేడు బీఆర్ఎస్ పార్టీ కొండమల్లేపల్లి మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం

**జయభేరి, కొండమల్లేపల్లి :**

భారత రాష్ట్ర సమితి కొండమల్లేపల్లి మండల కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం మండల కేంద్రంలో గల జనప్రియ గార్డెన్( ఫంక్షన్ హాల్ ) వద్ద సమయం ఉదయం 10 గంటలకు నిర్వహించబడును. కావున కొండమల్లేపల్లి మండల బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, సర్పంచులు,మాజీ ఎంపిటిసిలు, వార్డు మెంబెర్స్,పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులు,యువకులు, అభిమానులు, కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు. రమావత్ దస్రునాయక్ BRS పార్టీ కొండమల్లేపల్లి మండలం అధ్యక్షులు.

## గ్రామంలో కొత్త మోటర్ ను బోర్ కు ఫిట్ చేపించిన గ్రామ సర్పంచ్



**జయభేరి, డిండి :**

డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో పల్లె ప్రకృతి వనంలో ఉన్న బోర్ కు కొత్త మోటర్ ను బిగించి నీళ్లు రన్ చేపించిన గ్రామంలో కొత్తగా ఎన్నుకోబడిన గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఏ సమస్యలున్న నాకు తెలియజేయండి సమస్యలు దశలవారీగా తీర్చిదిద్దుతా అని తెలియజేసినారు.

## ఓమ్నీ వ్యాన్ లో మంటలు

**జయభేరి, రంగారెడ్డి:**

ఘట్కేసర్ అన్నోజిగూడ వద్ద భారీ అగ్నిప్రమాదం తప్పింది. ఘట్కేసర్ వైపు నుండి ఉప్పల్ వస్తున్న ఓమ్ని వ్యాన్ లో గ్యాస్ సిలిండర్ పేలి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. మంటలు అంటుకోవడంతో ఓమ్ని వ్యాన్ లో ఉన్న ప్రయాణికులు కిందకు దిగి పరుగులు తీసారు. ఓమ్ని వ్యాన్ హ్యాండ్ బ్రేక్ వేయకపోవడంతో ఓమ్ని వ్యాన్ పక్కనే ఉన్న పెట్రోల్ బంకులోకి దూసుకెళ్లింది. మంటలతో దూసుకెళ్లిన ఓమ్ని వ్యాన్ చూసి అప్రమత్తమైన పెట్రోల్ బంక్ సిబ్బంది అగ్నిమాపక పరికరాలతో మంటలు ఆర్పి వేసారు. ఘటనలో బంకు సిబ్బంది, వాహనదారులు, స్థానికులు ఒక్కసారిగ భయభ్రాంతులకు గురై పరుగులు పెట్టారు..

# ప్రజా పోరాటాలు వారధి సిపిఐ పార్టీ

**జయభేరి, యాదగిరిగుట్ట:**




యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే ప్రతి ఇంటింటికీ పాదయాత్ర కార్యక్రమం చేపట్టినట్లు సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు గోద శ్రీరాములు తెలిపారు. శుక్రవారం యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రతి ఇంటింటికీ సీపీఐ పేరుతో పాదయాత్ర నిర్వహించి సమస్యలు తెలుసుకున్నారు. నాలుగు రోజుల కార్యక్రమంలో భాగంగా తొలి రోజు 1వ వార్డు హనుమాన్ ఆలయం నుంచి ప్రారంభించి నాలుగు వార్డులలో ఇంటింటికీ తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గోద శ్రీరాములు మాట్లాడుతూ.. యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రజాసమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి సాధించిన చరిత్ర సిపిఐకి ఉందని,తహశీల్దార్, ఎంపీడీవో, ప్రభుత్వ హైస్కూల్, ఇంటర్మీడియేట్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు సీపీఐ ఎంతో కృషి చేసిందన్నారు. ఇళ్లు లేని నిరుపేదల కోసం ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పోరాటాలు నిర్వహించి బీసీ కాలనీలో 350 ప్లాట్లను నిరుపేదలకు పంపిణీ చేయించినట్లు గుర్తు చేశారు. అనేక సంవత్సరాలుగా యాదగిరిగుట్ట పట్టణంలోని నివసిస్తున్న చాలామందికి ఉండటానికి ఇల్లు లేక అద్దె ఇంట్లో కిరాయిలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, వారికి నివాస స్థలాల కోసం, యాదగిరిగుట్ట పట్టణంలోని అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుపరచాలని, నీటి సమస్య తీర్చాలని, పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర సమస్యలను తెలుసుకోవడం కోసం ప్రతి ఇంటికి వెళ్లి నేరుగా సమస్యలు తెలుసుకుంటున్నామన్నారు. గుర్తించిన సమస్యలన్నిటిని పరిష్కరించాలని ఈనెల 29న యాదగిరిగుట్ట మున్సిపల్ కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు పార్టీలకతీతంగా ప్రజలంతా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నేడు ఐదో వార్డు నుండి ఎనిమిదో వార్డు వరకు ప్రతి ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, కొల్లూరి రాజయ్య, పేరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్,పట్టణ కార్యదర్శి బబ్బూరి శ్రీధర్, సిపిఐ నేతలు పేరబోయిన పెంటయ్య, పేరబోయిన బంగారి, గోరేటి రాములు, బోదాసు జగన్, మీసాల దాసు, గోపగాని రాజు, గుండు వెంకటేష్, సంజీవ, కాటం శ్రీకాంత్, ముత్యాల పెంటయ్య, కాంబాల వెంకటేష్, మునుకుంట నరసమ్మ, మద్దూరు భాగ్యమ్మ, ఆరే పుష్ప,ఇంజ హేమలత, పబ్బాల స్వామి, అనంతుల నరసింహ, పాకాలపాటి రాజు, ఏనుగుల ఉపేందర్, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిలభారత బహిరంగ సభను జయప్రదం చెయ్యండి

- సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గని శెట్టి పిలుపు

**జయభేరి, పరవాడ:**




జనవరి 4న విశాఖపట్నంలో జరిగే సిఐటియూ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి సత్యనారాయణ పిలుపునిచ్చారు. పరవాడ మండలంలో ఫార్మసిటీలో శుక్రవారం బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గని శెట్టి మాట్లాడుతూ సిఐటియు 18వ అఖిలభారత మహాసభలు జయప్రదం చేయండి. డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు సిఐటియు అఖిలభారత మహాసభలు విశాఖపట్నం వేదిక కానున్నాయని సిఐటియు ఆవిర్భవించి 55 సంవత్సరాల కాలంలో మొదటిసారి ఆంధ్రప్రదేశ్లో విశాఖపట్నం మహాసభలకు వేదిక కానున్నదని. ఈ మహాసభలకు 2000 మంది ప్రతినిధులు అన్ని రాష్ట్రాల నుండి, కేంద్రపాలిత ప్రాంతాల నుండి హాజరవుతారని. ఈ మహాసభల్లో కేంద్ర బీజేపీ ప్రభుత్వం తీసుకొచ్చిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ప్రైవేటీకరణ విధానాలకు వ్యతిరేకంగా చర్చించి భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం అవుతారని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ కార్మిక వర్గానికి తీవ్ర నష్టం కలిగిస్తున్నాయని, బయటికి మేడిపండులా ఉన్న ఈ చట్టం లోపల కార్పొరేట్ కంపెనీలకి అనుకూలమైన విధానాల్ని అమలు చేస్తున్నారని ఇప్పటివరకు ఉన్న హక్కుల్ని కాలరాస్తున్నారని ఈనేపథ్యంలో జరుగు మహాసభల్లో ముగింపుగా జనవరి 4న భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారని, ఈ మహాసభలు జయప్రదానికి కార్మికులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని గని శెట్టి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్రీ పోతి నాయుడు, కే వెంకట్రావు, కే వెంకునాయుడు, ఏ రాజు, దూల. దేవుడు, వి కన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## హృదయపూర్వక శుభాకాంక్షలు

**జయభేరి, మేడ్చల్ :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ నేతృత్వంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్స రెడ్డి భూపతి రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ ఇంచార్జి బండి రమేష్, ఉప్పల్ నియోజకవర్గ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, మేడ్చల్ -మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కుత్బుల్లాపూర్ 'ఏ' బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి, ప్రభుత్వ విధానాలకు సలహాదారుగా అందిస్తున్న సేవలు అభినందనీయమని కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో మరెన్నో సంవత్సరాలు ప్రజాసేవ కొనసాగించాలని ఆకాంక్షించారు.

# సవాళ్లు.. ప్రతి సవాళ్లు...



- ఇక పై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్

**జయభేరి, మెదక్, డిసెంబర్ 26:**
ఇప్పటిదాక ఒక లెక్క. ఇక నుంచి మరో లెక్క. అడ్డగోలుగా మాట్లాడుతామ్. నోటికొచ్చినట్లు వాగుతామ్ అంటే కుదరదు. ప్రజాక్షేత్రంలోకి లాగుతాం. మీ సంగంతేంటో చూస్తామని.. కాంగ్రెస్ సర్కార్‌కు వార్నింగ్ ఇచ్చారు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. కాంగ్రెస్ సర్కార్‌కు కావాల్సిన టైమ్ ఇచ్చామని..ఇక పోరు బాటే అంటూ యుద్ధం ప్రకటించారు. దాదాపు రెండేళ్ల పాటు ఎర్రవల్లి ఫామ్‌హౌజ్‌కే పరిమితమైన గులాబీ బాస్ ఇకపై ఫుల్ యాక్టీవ్‌గా పాలిటిక్స్‌లో ఉంటానని చెప్పుకొచ్చారు.రెండేళ్ల కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లో ఎండగట్టేందుకు సంసిద్ధం అవుతున్నారు. ఇందులో భాగంగా సీఎం రేవంత్ రెడ్డి సొంత జిల్లా ఉమ్మడి మహబూబ్ నగర్‌ను ఎంచుకున్నారు కేసీఆర్. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, కృష్ణా జలాలను ఏపీకి తరలించే కుట్ర జరుగుతోందని ఆరోపిస్తున్న కేసీఆర్..

ఆందోళనలు, సభలు, సమావేశాలకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.కాంగ్రెస్ పాలన తెలంగాణకు శాపంగా మారిందని కేసీఆర్ శాపనార్థాలు పెట్టడం, హస్తం పార్టీ సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని ఆరోపించి ఇకపై ప్రజల్లోకి వెళ్తామని యుద్ధం ప్రకటించడంతో రాజకీయం వేడెక్కింది. రెండేళ్లుగా స్తబ్దుగా ఉన్న బీఆర్ఎస్ క్యాడర్‌లో కేసీఆర్ రాక ఉత్సాహాన్ని నింపింది. ఇక పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఆశించిన దాని కంటే మెరుగైన ఫలితాలు రావడంతో..ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో ఇంకా సత్తా చాటొచ్చన్న నమ్మకం పెరిగింది. కేసీఆర్ చేసిన కామెంట్స్ అధికార కాంగ్రెస్, ప్రధాన ప్రతిపక్షం మధ్య డైలాగ్‌వార్‌కు దారితీశాయి. బీఆర్ఎస్, కేసీఆర్ చరిత్ర ఇక ముగిసిన కథే అంటున్నారు సీఎం రేవంత్.

తాను రాజకీయాల్లో ఉన్నంతకాలం కేసీఆర్ కుటుంబం అధికారంలోకి రాదని, రానివ్వబోనని కొడంగల్ సాక్షిగా శపథం చేశారు. 2029 ఎన్నికల్లో 119 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 80 సీట్లు, 153 నియోజకవర్గాలకు ఎన్నికలు జరిగితే 100కుపైగా సీట్లు గెలుచుకుంటాం..ఇది తన సవాల్ రాసిపెట్టుకోండి అంటూ గర్జించారు రేవంత్. అందుకు అనుగుణంగానే కేసీఆర్‌తో పాటు గులాబీ పార్టీ నేతల దూకుడుకు బ్రేకులు వేసేలా పథకం రచిస్తున్నారన్న చర్చ జరుగుతోంది. బీఆర్ఎస్ పాలనలో స్కామ్‌లు జరిగాయంటూ కేసులు, విచారణలను స్పీడప్ చేస్తోంది కాంగ్రెస్ సర్కార్. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో సిట్ ఆఫీసర్లు కేసీఆర్ సహా కేటీఆర్, హరీశ్‌రావులకు నోటీసులు ఇచ్చేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. రెండేళ్ల తర్వాత జనంలోకి వచ్చేందుకు రెడీ అవుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు ఇది ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందన్న టాక్ వినిపిస్తోంది.కాంగ్రెస్ ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించిన కేసీఆర్‌కు.. సీఎం రేవంత్ రెడ్డి ఫోన్ ట్యాపింగ్ కేసుతో బ్రేకులు వేయబోతున్నారన్న చర్చ సాగుతోంది.

అంతే కాకుండా ఈ నెల 29 నుంచి ప్రారంభవుతున్న అసెంబ్లీ సమావేశాల్లో నదీజలాలు, ప్రాజెక్టుల అంశం ప్రధానంగా చర్చకు వచ్చే అవకాశం ఉంది. కృష్ణా జలాలపై బీఆర్ఎస్ ప్రభుత్వం ఏపీతో కుదుర్చుకున్న ఒప్పందం తెలంగాణకు శాపంగా మారిందని చెప్పేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ఫోన్ ట్యాపింగ్, కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్, ఫార్ములా ఈ కారు రేస్ వంటి అంశాలను సభలో ప్రస్తావనకు తెచ్చేందుకు రేవంత్ సర్కార్ ప్లాన్ చేస్తోందట.కేసీఆర్‌కు నోటీసులు కొత్త కాదని, కాళేశ్వరం ప్రాజెక్ట్ కుంగిపోవడంపై జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు హాజరై డీటేయిల్డ్‌గా సమాధానం ఇచ్చిన విషయాన్ని మర్చిపోవద్దంటున్నారు బీఆర్ఎస్ నేతలు. ఒకవేళ ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై కేసీఆర్‌కు సిట్ నోటీసులు ఇస్తే ఆయన విచారణకు హాజరవుతారా లేదా అన్న అంశంపై ఇంకా స్పష్టత లేదంటున్నాయి పార్టీ వర్గాలు. ఫార్ములా ఈ కారు రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రెండుసార్లు ఏసీబీ విచారణకు హాజరయ్యారు.కేటీఆర్ ప్రాసిక్యూషన్‌కు గవర్నర్ అనుమతి ఇవ్వడంతో అరెస్ట్ తప్పదన్న ప్రచారం జరుగుతోంది. ఇదంతా రాజకీయ కక్ష సాధింపు చర్య అన్నది కారు పార్టీ నేతల వాదన. కేసులు విచారణలు తమను చికాకు పెడుతున్నాయన్న అసహనం బీఆర్ఎస్ వర్గాల్లో కనిపిస్తోంది. కొత్త సంవత్సరంలో ప్రజల్లోకి వెళ్లాలనుకున్న గులాబీ దళపతి కేసీఆర్ దూకుడుకు..బ్రేకులు వేసేందుకు రేవంత్ పక్కా స్కెచ్ రెడీ చేశారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. రేవంత్ గేమ్‌కు కేసీఆర్ దగ్గరున్న ప్లాన్ ఏంటో చూడాలి మరి.

## ప్రజాపాలనలో మహిళలకు పెద్ద పీఠ

- కాంగ్రెస్ పాలనలో ప్రజలందరికీ సమాన అవకాశాలు
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఫెమినా మహిళ సేవ మండలి ఆధ్వర్యంలో 200 మందికి సర్టిఫికెట్ల జారీ




**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 26 :**
ప్రజా పాలనలో మహిళలకు పెద్దపీఠ. మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందడానికి కాంగ్రెస్ పార్టీ అన్ని విధాలు కృషి చేస్తుందన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్.
శుక్రవారం ఫరూఖ్ నగర్ మండల పరిషత్ సమావేశ మందిరంలో సయ్యద్ సుల్తాన్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆధ్వర్యంలో ఫెమినా మహిళా సేవ మండలి నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఫెమినా మహిళా సేవా మండలి అధ్యక్షురాలు ఆలియా సుల్తానా.. ఆధ్వర్యంలో ఫ్యాషన్ డిజైనింగ్ , బోటిక్ వంటి ఓరియంటెడ్ ఇన్కమ్ జెనరేట్ కోర్సులలో శిక్షణ పొందిన 200 మంది మహిళలకు సర్టిఫికెట్లను అందించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమానికి హాజరైన మైనారిటీ మహిళలను ఉద్దేశించి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ మహిళల కోసం ఆలియా సుల్తానా సేవలు ఎంతో అభినందనీయమన్నారు. తన వంతుగా పది మందికి సేవ చేయాలని ఆలోచన రావడం గొప్ప విషయమని, పేద మహిళల జీవితాల్లో మార్పు తెచ్చేందుకు ఏళ్ల తరబడి ఆమె చేస్తున్న కృషి ఎంతో గొప్పది అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగి ధైర్యంగా ఉండాలంటే వారికి స్వయం ఉపాధి పట్ల అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఫెమినా మహిళా మండలి ఏర్పాటు చేసి ఆమె అందిస్తున్న సేవలు మహిళలను మానసికంగా దృఢంగా ఉండేలా చేస్తున్నాయన్నారు. ప్రజా పాలనలో ప్రజలందరికీ సమాన అవకాశాలను కల్పిస్తూ మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందే దిశగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.



## వార్డ్ అభివృద్ధి పథంలో నడిపిస్తున్న వార్డు సభ్యుడు

**జయభేరి, చింతపల్లి :**
చింతపల్లి గ్రామంలో 1వ వార్డులో బొడ్డు వెంకటమ్మ ఇంటి వద్ద సాగర్ నీళ్ల నల్లా పాడై 2 సంవత్సరాలు అవుతుంది ఈ మధ్యలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో 1వ వార్డ్ మెంబర్ గా పోటీ చేసిన వందనపు ఆంజనేయులు మాట ఇచ్చిన ప్రకారం గెలవగానే రిపేరు చేయించినందున వారి ఇంటికి ఈరోజు నీళ్లు రావడం జరిగింది. వందనపు ఆంజనేయులు వార్డు సభ్యులు మాట్లాడుతూ నా వార్డులో ఏ సమస్యలున్న నా దృష్టికి తీసుకురండి నేను సమస్యలను తీరుస్తాను అని వాగ్దానం చేసినాడు. ఈ కార్యక్రమంలో వందనపు ఆంజనేయులు, మహమ్మద్ అష్రఫ్,ఎర్ర జగన్, అక్బర్ ,జావీద్ ,చెనమోని ఎల్లేశ్ ,అంజయ్య తదితరులు పాల్గొన్నారు.


## కాలుష్యం బారి నుండి పరవాడ ప్రజానీకాన్ని కాపాడండి

- ప్రజాదర్బార్లో గండి బాబ్జికి సినిమాహాల్ జంక్షన్ వ్యాపారులు వినతి




**జయభేరి, పరవాడ:**
ఫార్మా పరిశ్రమలు, బొగ్గు బూడిద లారీల కాలుష్యం నుంచి స్థానిక ప్రజలను, చెరువులను కాపాడాలని సినిమాహాల్ జంక్షన్లో ఉన్న వ్యాపారస్తుల వర్తక సంఘం సభ్యులు పెందుర్తి నియోజకవర్గం ఇంచార్జ్, ఏపీ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ గండి బాబ్జిని కోరారు. ఈ మేరకు శుక్రవారం తెదేపా మండల పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా దర్బార్లో సినిమాలు జంక్షన్లో వ్యాపారులు, రైతులతో కలిసి బాబ్జికి వినతి పత్రం అందించారు. ఫార్మా వ్యర్థ జలాలు స్థానిక చెరువుల్లో కలవకుండా, బొగ్గులారీలు వలన తమ వ్యాపారాలు దెబ్బ తింటున్నాయని దీనిపై అధికారులకు ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించిన ఫలితం శూన్యమని తెలిపారు అలాగే ప్రతిరోజు సినిమా హల్ రహదారి గుండా రాకపోకలు సాగించే వందలాది బొగ్గు బూడిదలారీల కాలుష్యంతో పరవాడ ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ముఖ్యంగా సినిమా హాల్ జంక్షన్, ఎండిఓ ఆఫీస్ జంక్షన్, సబ్ స్టేషన్ జంక్షన్ లలో భారీ స్థాయిలో బూడిద ఎగిసిపడి వ్యాపారాలు చేసుకోవడం చాలా ఇబ్బందికరంగా ఉందని, ద్విచక్ర వాహనదారుల కళ్ళల్లోకి బూడిద పడి తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని వ్యాపారులు ప్రజాదర్బార్లో మొరపెట్టుకున్నారు. బొగ్గు బూడిద లారీల కాలుష్యాన్ని తక్షణమే అరికట్టేలా చర్యలు తీసుకోవాలని తెదేపా జిల్లా సాంస్కృతిక విభాగం అధికార ప్రతినిధి పైల రామచంద్రరావు,వర్తక సంఘం ప్రతినిధులు గండి శ్రీనివాసరావు, రెడ్డి వెంకీ నాయుడు, కృష్ణరావు, రామచంద్ర రావు,కే గోపి కృష్ణ తదితరులు వినతిపత్రం ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా మండల పార్టీ అధ్యక్షులు కన్నూరు వెంకటరమణ,మాజీ జడ్పిటిసి పైలా జగన్నాధరావు, మండలంలో గల తెదేపా ముఖ్యనాయకులు, అర్జీదారులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లి రామరాజు పై దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేయాలి



**జయభేరి, దేవరకొండ :**
నల్గొండ జిల్లా బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ పై దాడి చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి అతని అనుచరులను వెంటనే అరెస్ట్ చేయాలని సామాజిక వేత్త బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో బీసీ నాయకత్వాన్ని ఓర్వలేక ఇలాంటి దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేయాలని చూస్తున్నారు. మీ ప్రవర్తన రాష్ట్రంలో ఉన్నటువంటి యావత్తు బిసి జనాభా గ్రహిస్తుందని రాజకీయంగా బీసీలను అణచి వేయడానికి కుట్ర పన్ను తున్నారని తక్షణమే పార్టీ అధినాయకత్వం జిల్లా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వెరికేటి శ్రీనివాస్ చారి, భీమగోల శివ, మాకం చంద్రమౌళి, శివ తదితరులు పాల్గొన్నారు.




## తెలుగు పల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా గ్రామ సర్పంచ్

**జయభేరి, దేవరకొండ :**
తెలుగుపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా అని తెలుగుపల్లి గ్రామ సర్పంచ్ చాట్ల రమాదేవిరాములు అన్నారు.శుక్రవారం దేవరకొండ మండలం తెలుగుపల్లి గ్రామంలో రోడ్డు పక్కన ఉన్న పిచ్చి మొక్కల తొలగింపు కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ రమాదేవి రాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ స్వేచ్ఛ గ్రామ పంచాయతీ గా మారుస్తా అని తెలిపారు.గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ వీర బాలల దినోత్సవం

- జోరా సింగ్, ఫతే సింగ్లకు ఏబీవీపీ నివాళి




**జయభేరి, దేవరకొండ :**
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ నగర శాఖ ఆధ్వర్యంలో జాతీయ వీర బాలల దినోత్సవం పురస్కరించుకొని స్థానిక పాఠశాలలో జోరా సింగ్ మరియు ఫతే సింగ్ చిత్రపటానికి విదార్థులు పూలతో నివాళులర్పించారు ఈ సందర్భంగా ఏబీవీపీ నల్లగొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ.. మొఘలుల అరాచక పరిపాలనను ఎదిరించి ప్రాణత్యాగానికి వెనుకాడనిసిక్కు గురువు గురు గోవింద్ సింగ్ కుమారులు 7 సంవత్సరాల ఫతేసింగ్, 9 సంవత్సరాల జొరావర్ సింగ్ వీరగాథను వారి త్యాగాలను దేశ ప్రజలు నిత్యం స్మరించుకోవాలని చిన్నపిల్లలు అయినా సరే తండ్రి, అన్నల బాటలో దేశం కోసం, ధర్మం కోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా సమర్పించిన భారత మాత ముద్దు బిడ్డలు అని నాటి నవాబ్ వజీర్ ఖాన్ చూపెట్టిన ప్రలోభాలకు తాయిలాలకు లొంగకుండా చూపెట్టిన భయానికి భయపడకుండా తమ తండ్రి గురు గోవింద్ సింగ్ గౌరవ మర్యాదలను కాపాడుకుంటూ ఈ దేశ ధర్మ స్వాభిమానాన్ని ఏ విదేశీ దురాక్రమదారుడి ముందు తాకట్టు పెట్టకుండా నవాబ్ 24 డిసెంబర్ 1704 న సజీవ సమాధిని చేస్తున్న సరే వారిలో ఎక్కడ భయము అనేది లేకుండా స్వాభిమానంతో వీరత్వాన్ని ప్రదర్శించి ఈ దేశ ధర్మ స్వాభిమానం అన్నిటికంటే విలువైనదని పసివయసులో ప్రాణత్యాగం చేసి నిరూపించిన ఆ వీర బాలలను వారి త్యాగాన్ని ప్రతి భారతీయుడు ప్రతిదినము స్మరించుకుంటు స్ఫూర్తిగా తీసుకోవలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి పగిళ్ల విక్రమ్, నగర సంయుక్త కార్యదర్శి యలమల హేమసుందర్, సుంకోజు బన్నీ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకృతి డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, డిసెంబర్ 26 :**
శరీర ఆరోగ్యానికి దంత ఆరోగ్యం ఎంతో ముఖ్యమని,అందమైన చిరునవ్వుకు, సంపూర్ణ ఆరోగ్యానికి దంతాల ఆరోగ్యం ఎంతో ముఖ్యమని అటువంటి దంతాల ఆరోగ్య రక్షణ కొరకు ఆకృతి దంత వైద్యశాల ఏర్పాటు అభినందనీయమని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని పోలీస్ స్టేషన్ రోడ్డులో మోహన్ డాక్టర్ భాగ్యశ్రీ నూతనంగా ఏర్పాటు చేసిన ఆకృతి దంత వైద్యశాల ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కానుగు,అనంతయ్య ఈశ్వర్ రాజు,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రఘునాథ్ యాదవ్,రాయికల్ వెంకట్ రెడ్డి బీఆర్ఎస్ యువ నాయకులు లింగం, దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నవైకాపా నేతలు

**జయభేరి, విశాఖపట్నం:**



మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వైసిపి శ్రేణులు వేట కొడవళ్లు వంటి మారణాయుధాలతో ప్రదర్శ నలు చేస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేయడం శోచనీయమని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీని వాసరావు అన్నారు. మారణాయు ధాలు పట్టుకుని బహిరంగంగా ప్రద ర్శనలు చేయడం ప్రజాస్వామ్య వ్యవస్థకు తీవ్రమైన ప్రమాదమని, ఇటువంటి చర్యలపై ఆర్మ్స్ యాక్ట్ కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి, విజన్తో రాష్ట్రానికి పెట్టుబడిదారులు, ప్రము ఖ కంపెనీలు ఆకర్షితువు తున్నారని తెలిపారు. శాంతి, భద్రత, స్థిరమైన పాలన ఉన్నప్పుడే పెట్టుబడులు వస్తాయని చెప్పారు. పెట్టుబడిదా రులను భయ పెట్టే కుట్రలో భాగంగా వైసిపి,జగన్ అనుయాయులు రాష్ట్రాన్ని అశాంతివైపు నెట్టే ప్రయ త్నం చేస్తోందన్నారు. ఈ హింసాత్మ క రాజకీయ సంస్కృతిని తమ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబో దని చెప్పారు.

